



# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 357, పేజీలు - 08

బుధవారం, మే 21, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati







## కేసీఆర్‌కు
# కాళేశ్వరం కమిషన్ నోటీసులు

**- విచారణకు హాజరు కావాలని ఆదేశాలు**

**- కేసీఆర్, హరీశ్ రావు, ఈటల రాజేందర్‌కు నోటీసులు**
**- నోటీసులు జారీ చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ - వివరణ ఇచ్చేందుకు 15 రోజుల గడువు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయాలు కీలక మలుపు తీసుకుంటున్నాయి. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్న నాటి నుంచి ఆరోపిస్తున్న కాళేశ్వరం నిర్మాణంలో విచారణ కీలక టర్న్ తీసుకుంది. కమిషన్ కాల పరిమితి పెంచుతూ నిర్ణయం తీసుకున్న వెంటనే ఇప్పుడు కేసీఆర్కు కాళేశ్వరం విచారణ కమిషన్ నోటీసులు జారీ చేశారు. కేసీఆర్తో పాటు హరీశ్రావు, ఈటల రాజేందర్ లకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు ఇచ్చింది. వీరు హాజరయ్యేందుకు 15 రోజులు గడువును జస్టిస్పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చింది.

### కమిషన్ విచారణ

కాళేశ్వరం విచారణ కీలక మలుపు తీసుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నిర్మాణం వ్యవహారంలో నిజాన్ని నిగ్గు తేల్చాల్సిందిగా జస్టిస్ పీసీ ఘోష్ అధ్యక్షతన కమిషన్‌ను ఏర్పాటు చేసింది. దాదాపు ఏడాదిన్నరగా కమిషన్ విచారణ కొనసాగుతోంది. కమిషన్ విచారణ గడువు ఈ నెలాఖరితో ముగియనుంది. అయితే కమిషన్ గడువును ప్రభుత్వం మరో రెండు నెలల పాటు (జూలై 31) వరకు పొడిగించింది. కమిషన్ విచారణలో భాగంగా బ్యారేజీ నిర్మాణంలో పనిచేసిన ఏఈలు, డీఈలు, ఎస్ఈలతో పాటు రాష్ట్ర స్థాయి అధికారులందరినీ కమిషన్ విచారించింది. వారి నుంచి అఫిడవిట్ల రూపంలో వాంగ్మూలాన్ని స్వీకరించి వాటిని క్రాస్ ఎగ్జామిన్ చేయడంతో పాటు బహిరంగంగా విచారించింది కమిషన్. ప్రాజెక్టులను నిర్మించిన కంపెనీల ప్రతినిధులను కూడా విచారించింది.

2లో..

## మతానికీ ఆధారం
# అడుగుతారా.?

**- వక్ఫ్ చట్టంపై సుప్రీంలో పిటిషనర్ల ప్రశ్న**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కేంద్రం తెచ్చిన వక్ఫ్ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై మంగళవారం సుప్రీంకోర్టులో మరోసారి వాడీవేడిగా వాదనలు సాగాయి. తొలిసారి విచారణ చేపట్టిన సీజేఐ బీఆర్ గవాయ్ ప్రత్యేక పరిస్థితుల్లో తప్ప పార్లమెంట్ ఆమోదించిన చట్టాలపై తాము జోక్యం చేసుకోబోమని తెలిపారు. అనంతరం ఈ చట్టాన్ని సవాల్ చేయడానికి తగిన కారణాల్ని పిటిషనర్ల న్యాయవాదులు ఏకరువు పెట్టారు. సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వీ వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ తమ వాదనలు వినిపించారు.కేంద్రం తెచ్చిన వక్ఫ్ చట్టం కారణంగా సెంట్రల్ వక్ఫ్ బోర్డులో ముస్లింలు మైనార్టీలుగా మారుతున్నారని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సుప్రీంకోర్టు దృష్టికి తెచ్చారు. 22 మంది సభ్యుల్లో 10 మంది

2లో..

## గుల్జార్ హౌస్
# అగ్నిప్రమాద ఘటనపై కమిటీ

**- ఆరుగురు ఉన్నతాధికారులతో ఏర్పాటు**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ పాతబస్తీలోని గుల్జార్ హౌస్ సమీపంలో జరిగిన ఘోర అగ్ని ప్రమాద ఘటన 17మంది ప్రాణాలు తీసిన విషయం తెలిసిందే. ఈ అతిపెద్ద అగ్ని ప్రమాద ఘటనకు గల కారణాలను లోతుగా విచారించడానికి, భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉన్నత స్థాయి దర్యాప్తుకు ఆదేశించిన తెలంగాణ ప్రభుత్వం

2లో..

## సీఎం రేవంత్ కాళ్లు మొక్కిన
# ఐఏఎస్ శరత్

**- సీఎస్ తీవ్ర ఆగ్రహం, అధికారులందరికీ వార్నింగ్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటలో పర్యటించారు. ఈ సందర్భంగా సీఎం ప్రసంగించి వెళ్లిపోయే సమయంలో అనూహ్య సంఘటన చోటు చేసుకుంది. ఆ సభలో స్టేజీ మీదే ఐఏఎస్ అధికారి శరత్ సీఎం రేవంత్ రెడ్డి కాళ్లను మొక్కడం సంచలనంగా మారింది. ఈ ఘటనకు సంబంధించిన

2లో..

# రైతు సమస్యలపై కమిటీ ఏర్పాటు

**- ఏపీ కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన ఏపీ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సుదీర్ఘంగా సాగిన ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి సమావేశంలో పలు అంశాలపై కేబినెట్ చర్చించింది. అనంతరం పలు కీలక ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. ఈ క్రమంలోనే ముత్తుకూరులో పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే ఏపీఐఐసీకి 615 ఎకరాలు కేటాయించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అదానీ పవర్‌కు తాడిమర్రిలో 500 మెగావాట్లు, కొండాపురంలో 1000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల కోసం భూ కేటాయింపులకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎకరా రూ.5 లక్షలు చొప్పున భూమి కేటాయించేందుకు అనుమతి ఇచ్చింది. మరోవైపు హైదరాబాద్‌లోని పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీని ఆంధ్రప్రదేశ్‌కు తరలించాలనే ప్రతిపాదనకు కూడా ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. 2,260 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ల నియామకానికి పచ్చజెండా ఊపింది. ఇక విద్యార్థులకు కోచింగ్ ఇచ్చేందుకు గానూ స్టడీసెంటర్లు ఏర్పాటు చేసేందుకు అంబేద్కర్ ఓపెన్ వర్సిటీకి ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి అనుమతి ఇచ్చింది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి 500 ఎకరాలు కేటాయించాలన్న మంత్రుల కమిటీ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఏపీ లెదర్ ఫుట్‌వేర్ పాలసీ 4.0కి ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. అమరావతి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ద్వారా లీగల్ వర్సిటీ ఏర్పాటు చేసేందుకు

2లో..

## నేపాల్‌లో
# భూకంపం

**- రిక్టర్ స్కేలుపై 4.7 తీవ్రత నమోదు**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** హిమాలయ దేశం నేపాల్‌లో మరోసారి భూమి కంపించింది. మంగళవారం సంభవించిన ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.7గా నమోదైనట్లు జాతీయ భూకంప పర్యవేక్షణ, పరిశోధన

2లో..

# పేర్లు రాసిపెట్టుకోండి.. సినిమా చూపిస్తాం

**- మరోసారి వార్నింగ్ ఇచ్చిన జగన్**

**- కూటమి ప్రభుత్వం, అధికారులకు జగన్ తీవ్ర హెచ్చరిక**
**- అన్యాయాలు చేస్తే ఎవరినీ వదిలేది లేదని వార్నింగ్**
**- రాష్ట్రంలో ప్రస్తుతం రాక్షస పాలన సాగుతోందని విమర్శ**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** వల్లభనేని వంశీ, నందిగం సురేష్‌లను వేధిస్తున్నారని వైఎస్ జగన్ అన్నారు. కూటమి ప్రభుత్వం, కొందరు అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అన్యాయాలకు పాల్పడే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. మన టైం వస్తుంది "సినిమా చూపిస్తాం" అని వార్నింగ్ ఇచ్చారు. వైసీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో తాడేపల్లిలో సమావేశం అయ్యారు. ప్రస్తుతం రాక్షస ప్రభుత్వం నడుస్తోందన్నారు. కలియుగంలో రాజకీయాలు చేయాలంటే భయం ఉండకూడదు. కేసులకు, జైళ్లకు బెదిరిపోకూడదు. అలా అయితేనే రాజకీయాలు చేయగలమని పార్టీ నేతలకు ధైర్యం చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే చంద్రబాబు ఖూనీ చేస్తున్నారని విమర్శించారు. స్థానిక సంస్థల ఉప



ఎన్నికల్లో ఇది స్పష్టంగా కనిపిస్తోందని తిరువూరు వంటి ప్రాంతాల్లో వైసీపీకి సంఖ్యాబలం ఉన్నప్పటికీ, టీడీపీ పోటీకి దిగడం ఏమిటని ప్రశ్నించారు. వైసీపీ ఆధిక్యం ఉంటే ఎన్నికలను

2లో..

## హైదరాబాద్‌లో
# మయన్మార్ వాసుల కలకలం

**- నకిలీ పత్రాలతో ఆధార్, పాన్**




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ నగరంలో అక్రమంగా నివసిస్తూ, నకిలీ పత్రాలతో భారత ప్రభుత్వ గుర్తింపు కార్డులు పొందిన మయన్మార్ దేశస్థుల ముఠా గుట్టు రట్టయింది. రాచకొండ ఎస్ఓటీ పోలీసులు మంగళవారం జరిపిన దాడుల్లో మయన్మార్ జాతీయులను అదుపులోకి తీసుకున్నారు. వీరు కొన్నేళ్ల క్రితం మయన్మార్ నుంచి అక్రమంగా మన

2లో..

## అనంచిన్నిపై
# తొలి కేసు కొట్టివేత

8లో..

## చట్టం ముందు
# అందరూ సమానమే

**- కేసీఆర్‌కు నోటీసులపై స్పందించిన మంత్రి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్

2లో..

# కమిషన్ నోటీసులపై ఏం చేద్దాం.?

**- ఫామ్‌హౌస్‌లో కేసీఆర్‌తో హరీష్ రావు సుదీర్ఘ భేటీ**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నుంచి నోటీసులు అందుకున్న నేపథ్యంలో, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీశ్ రావు సమావేశమయ్యారు. ఈ భేటీ సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో జరిగింది. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరు కావాల్సి ఉండటంతో, ఈ సమావేశానికి రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన బ్యారేజీల నిర్మాణంలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై జస్టిస్

2లో..

# రోహింగ్యాల వలసలతో పెను ముప్పు

**- వారికి ఆధార్, ఓటరు, రేషన్ కార్డుల జారీపై తీవ్ర ఆందోళన**
**- కొందరు అధికారుల సాయంతోనే రోహింగ్యాలు స్థిరపడుతున్నారని పవన్ అనుమానం**
**- గతంలో బెంగాల్ నుంచి ఏపీకి భారీగా వలస వచ్చిన వైనం**
**- ఈ అంశంపై పోలీసులకు లేఖ రాశానని వెల్లడించిన ఉప ముఖ్యమంత్రి**




అమరావతి (ప్రశ్న న్యూస్) రోహింగ్యాల అక్రమ వలసలు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను తీవ్రతరం చేయడమే కాకుండా, దేశ అంతర్గత భద్రతకు కూడా పెను ప్రమాదంగా పరిణమిస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు ప్రభుత్వ యంత్రాంగంలోని వ్యక్తుల సహకారంతోనే రోహింగ్యాలు ఇక్కడ స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారని, వారికి సులభంగా ఆధార్, ఓటరు, రేషన్ కార్డులు కూడా అందుతున్నాయని సంచలన ఆరోపణలు చేశారు. గన్నవరం ఎయిర్ పోర్టులో పవన్ కల్యాణ్ జాతీయ మీడియాతో మాట్లాడారు. గతంలో, ముఖ్యంగా 2017-18 సంవత్సరాల మధ్యకాలంలో, పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా నుంచి పెద్ద సంఖ్యలో రోహింగ్యాలు బంగారం పని నిమిత్తం ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాలకు

2లో..

## ఆరోగ్యకర ప్రపంచం కోసం
# 3 సూత్రాలు

**- వెల్లడించిన ప్రధాని మోదీ**

2లో..



# కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు

## విచారణ వేళ

అలాగే ప్రాజెక్ట్ డిజైన్లు చేసిన కంపెనీల ప్రతినిధులను కూడా కమిషన్ ఎంక్వైరీ చేసింది. ఈ ఏడాది పాటు సుదీర్ఘంగా జరిపిన ఈ విచారణలో దాదాపు అందరూ కూడా కేసీఆర్ పేరే చెప్పినట్లు తెలుస్తోంది. బ్యారేజీకి సంబంధించిన స్థలాల ఎంపికను ఎవరు చేశారని ప్రశ్నించగా ప్రధానంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పేరునే ప్రస్తావించినట్లు సమాచారం. స్థలాల ఎంపిక, బ్యారేజీలకు సంబంధించి కీలక నిర్ణయాలు, చెల్లింపుల నిర్ణయాల్లో కూడా ఆనాటి సీఎం కేసీఆర్, అప్పటి ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ ప్రమేయంతో జరిగినట్లు ప్రాథమిక నిర్ధారణకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వచ్చినట్లు తెలుస్తోంది. అలాగే కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపు తుది దశకు చేరుకుంది. ఇప్పటి వరకు వచ్చిన ఆధారంగా వచ్చిన వివరాలతో ఓ నివేదికను కూడా సిద్ధం చేసింది.

## కేసీఆర్‌కు పిలుపు

దీంతో, మాజీ సీఎం కేసీఆర్ ను విచారించాలని కమిషన్ నిర్ణయించింది. అందులో భాగంగానే కేసీఆర్ సహా హరీష్, ఈటెలకు నోటీసులు పంపించింది. జూన్ 5లోపు వీళ్లు కమిషన్ ముందు హాజరై కమిషన్ అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిందిగా జస్టిస్ పీసీ ఘోష్ నోటీసుల్లో పేర్కొన్నారు. జూన్ 5 లోపు వాళ్లు ఎంచుకున్న తేదీ అయినా లేదా కమిషన్ నిర్ణయించిన తేదీల్లో విచారణ హాజరు కావాల్సిందిగా నోటీసులు పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు కమిషన్ నిర్దేశించిన విధంగా కేసీఆర్ విచారణకు హాజరవుతారా లేక, న్యాయపరంగా అందుబాటులో ఉన్న మార్గాలను అన్వేషిస్తారా అనేది కీలకంగా మారుతోంది. అయితే కేసీఆర్, హరీష్, ఈటెల కు నోటీసుల జారీ తో రాజకీయంగా ఉత్కంఠ పెరుగుతోంది.

# మతానికీ ఆధారంఅడుగుతారా.?

ముస్లింలు ఉంటే మరో 10 మంది న్యాయనిపుణులు, బ్యూరోక్రాట్ ఉన్నారన్నారు. అలాగే కేంద్ర మైనార్టీ మంత్రి ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం దేశంలో ఉన్న హిందూ, సిక్కు మత సంస్థల్లో హిందూయేతరులు కానీ ముస్లింలు కానీ ఒక్కరు కూడా లేరన్నారు. వక్ఫ్ ఆస్తిని సృష్టించడం సెక్యులర్ కాకపోవచ్చుని, కానీ ముస్లింలు దేవుడికి సమర్పించుకునే ఆస్తి అన్నారు. అలాగే పిటిషనర్ల తరఫున హాజరైన మరో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి కూడా తన వాదన వినిపించారు. ఇందులో దరఖాస్తుదారుడు వక్ఫ్ రిజిస్ట్రేషన్ కోసం ఎప్పటికీ రిజిస్ట్రేషన్ ఆఫీసుల చుట్టూ తిరుగుతూ ఉండాల్సిందేనన్నారు. ఇది కేవలం భయాన్ని కలిగించడానికే అన్నారు. ప్రతి మతంలో మత సంస్థలు ఉన్నాయని, మీరు గత 5 సంవత్సరాలుగా దానిని ఆచరిస్తున్నారని నిరూపించమని ఏ మత సంస్థ మిమ్మల్ని అడుగుతుందని ప్రశ్నించారు. మతం యొక్క రుజువును ఎవరు అడుగుతారన్నారు. ఈ చట్టం ప్రకారం వివాదం తలెత్తిన వెంటనే ఆస్తి వక్ఫ్ హోదాను కోల్పోతుందని గుర్తుచేశారు. మతపరమైన చట్టంలో మతాన్ని పునర్నిర్వచించడం ఇదే మొదటిసారి అని మరో పిటిషనర్ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది రాజీవ్ ధావన్ తెలిపారు. మనది లౌకిక దేశమని, తన క్లయింట్లలో ఒకరు సిక్కు అని, తాను వక్ఫ్‌కు తోడ్పడాలనుకుంటున్నానని తెలిపారు. వక్ఫ్ గా గుర్తింపు కొనసాగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మరోవైపు కొత్త చట్టం ప్రకారం ప్రమాణాన్ని నెరవేర్చడానికి ఎవరైనా ఇస్లాంను ఎలా ఆచరిస్తారని సీనియర్ న్యాయవాది హుజెఫా అహ్మది అడిగారు. మీరు రోజుకు ఐదుసార్లు ప్రార్థన చేస్తారా అని తనను అడుగుతారా.? ఆపై ఎవరైనా నేను తాగుతానా అని అడుగుతారని ప్రశ్నించారు. అనంతరం ఈ పిటిషన్లపై విచారణ రేపటికి వాయిదా పడింది.

# గుల్జార్ హౌస్ అగ్నిప్రమాద ఘటనపై కమిటీ

ఈ మేరకు ఆరుగురు సీనియర్ అధికారులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి, రవాణా శాఖ మంత్రి అయిన పొన్నం ప్రభాకర్ ఈ కమిటీ వివరాలను వెల్లడించారు. ఈ కమిటీలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆర్.వి కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్, ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి ఉన్నారు. అలాగే హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొడక్షన్ ఏజెన్సీ (హైడ్రా) కమిషనర్ ఏవి రంగనాథ్, తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ అలీ ఫారూఖీ సభ్యులుగా ఉన్నారు . తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకే కుటుంబానికి చెందిన 17మంది మృతి చెందిన ఈ దారుణ దుర్ఘటన పైన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసే సమగ్ర దర్యాప్తు జరపాలని ఆదేశించారు.భవిష్యత్తులో ఇటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అందుకు నివారణ చర్యలు ఏ విధంగా తీసుకోవాలో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. ఇక కమిటీ నివేదిక ఇచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి తరువాత చర్యల పైన నిర్ణయం తీసుకోనున్నారు. ఈ కమిటీ ద్వారా భవిష్యత్తులో ఇటువంటి దారుణ ఘటనలు జరగకుండా తగు చర్యలను తీసుకోవడం, ఆ దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని అందరూ భావిస్తున్నారు.అయితే ఈ ఘటనకు అక్రమ విద్యుత్ కనెక్షన్లు కారణం అని భావిస్తున్నారు.

# సీఎం రేవంత్ కాళ్లు మొక్కిన ఐఏఎస్ శరత్

దృశ్యాలు మీడియా, సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర దుమారం రేపుతోంది. ఒక ఐఏఎస్ అధికారి హోదాలో ఉన్న వ్యక్తి ముఖ్యమంత్రి కాళ్లు పట్టుకోవడం ఏంటనే విమర్శలు ఇప్పుడు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారం తీవ్ర విమర్శలకు తావిస్తుండటంతో తెలంగాణ సీఎస్ కే రామకృష్ణారావు తీవ్రంగా స్పందించారు. ప్రజా సమావేశాల్లో అధికారులు అనుచిత ప్రవర్తన సీఎస్ రామకృష్ణారావు ఐఏఎస్ అధికారులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హితవు పలికారు. అధికారుల ప్రవర్తనతో ప్రజల్లో ఐఏఎస్‌లపై నమ్మకం తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు. ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారుల ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించకూడదని ఆయన తేల్చి చెప్పారు. ఏ అధికారి అయినా 1968 ఐఏఎస్ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సీఎస్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఇటీవల కొంతమంది ప్రభుత్వ అధికారులు ఆల్ ఇండియా సర్వీసెస్ ప్రతిష్ట దెబ్బతినే విధంగా ప్రవర్తిస్తున్నారని ఈ సందర్భంగా సీఎస్ కే రామకృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక నుంచి రాజకీయ సమావేశాల్లో అధికారులు ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తాజాగా ఉత్తర్వులు కూడా జారీ చేశారు. అయితే ఐఏఎస్ శరత్ చేసిన అనుచిత ప్రవర్తనపై కూడా క్రమశిక్షణ చర్యలు తప్పవని సీఎస్ స్పష్టం చేశారు. రాజకీయ నాయకులతో ఉన్నప్పుడు ఐఏఎస్ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా కే రామకృష్ణారావు పేర్కొన్నారు.

# రైతు సమస్యలపై కమిటీ ఏర్పాటు

ఆమోదం తెలిపిన ఏపీ కేబినెట్.. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ఆమోదించిన 11 సంస్థల పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. ఈ 11 సంస్థలు రూ.30 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. వీటి ద్వారా 35 వేల ఉద్యోగాల కల్పన జరగనుంది.మరోవైపు ఏపీ కేబినెట్ భేటీలో రైతుల సమస్యలపైనా సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ సందర్భంగా పంట దిగుబడులు, అంతర్జాతీయ మార్కెట్లో ధరలపైనా ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. ఈ సందర్భంగా గిట్టుబాటు ధరలు, వ్యవసాయ దిగుబడులు, నిత్యావసరాల ధరలపై ఆరుగురు మంత్రులతో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశారు. రైతులకు గిట్టుబాటు ధర దక్కేలా ఈ కమిటీ నిరంతరం పర్యవేక్షించనుంది. మరోవైపు ఏపీ కేబినెట్ భేటీలో 45 నిమిషాల పాటు వ్యవసాయ రంగం, రైతుల కష్టాలు, మార్కెటింగ్ అంశాలపైనే ప్రధానంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా రైతులకు ఊరట కలిగించేలా, క్షేత్ర స్థాయిలో ఫలితాలు కనిపించేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

# హైదరాబాద్‌లో మయన్మార్ వాసుల కలకలం

దేశంలోకి ప్రవేశించి, ఇక్కడ తప్పుడు ధృవపత్రాలు సృష్టించి ఆధార్ కార్డులు, పాన్ కార్డులు, గ్యాస్ కనెక్షన్లు పొందినట్లు పోలీసులు గుర్తించారు. ఈ వ్యవహారంలో మదర్సాలో పనిచేసే కొందరు ఉపాధ్యాయుల పాత్ర కీలకమని తేలింది.పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, మయన్మార్‌కు చెందిన మహ్మద్ అమీన్, ఆయన భార్య మహ్మద్ రుమానా అక్తర్, వారి కుమారుడు మహ్మద్ నయీమ్ 2011 సంవత్సరంలో అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించారు. అనంతరం 2014లో హైదరాబాద్ నగరానికి చేరుకుని, పెద్ద అంబర్‌పేట్ ప్రాంతంలో నివాసం ఏర్పరచుకున్నారు. మహ్మద్ అమీన్ స్థానికంగా ఓ బ్యాటరీ దుకాణాన్ని నడుపుతున్నాడు.వారు అక్రమంగా ఆధార్ కార్డులు పొందిన వైనంపై పోలీసులు దృష్టి సారించారు. మదర్సాలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న మహ్మద్ హారీస్, అయాజ్‌ల సహాయంతో మహ్మద్ అమీన్ మంచాల గ్రామంలోని మీ-సేవా కేంద్రం ద్వారా ఆధార్ కార్డు సంపాదించినట్లు విచారణలో తేలింది.

ఆ తర్వాత, నకిలీ వివాహ ధృవపత్రాన్ని సృష్టించి, దాని ఆధారంగా తన భార్య రుమానా అక్తర్‌కు కూడా ఆధార్ కార్డు ఇప్పించాడు. ఇక వీరి కుమారుడైన నయీమ్‌కు, మయన్మార్ నుంచే అక్రమంగా వచ్చి బాలాపూర్‌లో స్థిరపడిన షోయబ్ మాలిక్ అనే వ్యక్తి నకిలీ పత్రాలతో ఆధార్ కార్డు వచ్చేలా చేశాడు. ఈ కుటుంబం తప్పుడు పత్రాలను సమర్పించి ప్రభుత్వ గుర్తింపు కార్డులు పొందిన వ్యవహారంపై పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో రంగంలోకి దిగిన రాచకొండ ఎస్ఓటీ పోలీసులు వారిని అరెస్టు చేశారు. వారి నుంచి నకిలీ ఆధార్ కార్డులతో పాటు, వాటి ఆధారంగా పొందిన పాన్ కార్డులు, గ్యాస్ బుక్‌లు, బ్యాంకు ఖాతాలు, పాస్‌బుక్‌లు వంటి ఇతర కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వీరికి సహకరించిన అయాజ్, షోయబ్ మాలిక్ ప్రస్తుతం పరారీలో ఉన్నారని, వారి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని పోలీసులు వివరించారు.

# పేర్లు రాసిపెట్టుకోండి.. సినిమా చూపిస్తాం

నిలిపివేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పోలీసులు కూడా ఏకపక్షంగా వ్యవహరిస్తూ వైసీపీ వారిని అరెస్టులు చేస్తూ, టీడీపీ వారిని వదిలేస్తున్నారని అన్నారు.కొడితామంటే కొట్టించుకోవాలని జగన్ సలహా ఇచ్చారు. అయితే ఏ పుస్తకంలోనైనా పేర్లు రాసుకోండి. అన్యాయం చేయాలనుకుంటే చేయమనండి, కొడతానంటే కొట్టమనండి. కానీ, మాకూ సమయం వస్తుంది. అప్పుడు అన్యాయాలు చేసిన ప్రతి ఒక్కరికీ సినిమా చూపిద్దామన్నారు. రిటైర్ అయిన వారిని కూడా లాక్కొచ్చి తీరుతామని దేశం విడిచి పారిపోయినా రప్పిస్తామని చెప్పుకొచ్చారు. చంద్రబాబు నాటిన విత్తనాలే ప్రస్తుత పరిస్థితులకు కారణమని, మహిళలని కూడా చూడకుండా నెలల తరబడి జైళ్లలో పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక కేసులో బెయిల్ వస్తే, వెంటనే మరో కేసు నమోదు చేస్తున్నారని, వల్లభనేని వంశీ విషయంలోనూ ఇలాగే వ్యవహరించారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. దళితుడైన నందిగం సురేష్‌ను కూడా అన్యాయంగా నెలన్నరకు పైగా జైల్లో ఉంచి, బయటకు వచ్చిన తర్వాత మళ్లీ కేసు పెట్టి జైలుకు పంపారని అన్నారు. జగన్ 2.0లో కార్యకర్తలకు మాత్రమే ప్రాధాన్యత ఉంటుందన్నారు. కచ్చితంగా వైసీపీ కార్యకర్తే నంబర్ వన్ అవుతాడని, కార్యకర్తలకు అండగా నిలబడతామని ఆయన కార్యకర్తలకు చెప్పారు.

# నేపాల్‌లో భూకంపం

కేంద్రం వెల్లడించింది. వారం రోజుల వ్యవధిలో నేపాల్‌లో భూకంపం రావడం ఇది రెండోసారి కావడంతో స్థానికులలో కొంత ఆందోళన నెలకొంది. భూకంప కేంద్రం రాజధాని ఖాట్మండుకు వాయువ్యంగా సుమారు 250 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాస్కీ జిల్లాలోని సినువా ప్రాంతంలో కేంద్రీకృతమైనట్లు అధికారులు గుర్తించారు. ఈ భూకంపం కారణంగా కాస్కీతో పాటు సమీపంలోని తనహు, పర్వత్, బాగ్లుంగ్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో కూడా ప్రజలు స్వల్ప ప్రకంపనలు గుర్తించినట్లు సమాచారం. అయితే, ఈ తాజా భూకంపం వల్ల ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి నష్టం గానీ, ప్రాణ నష్టం గానీ జరిగినట్లు తమ దృష్టికి రాలేదని అధికారులు స్పష్టం చేశారు. నష్టంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని వారు పేర్కొన్నారు.

నేపాల్‌లో భూకంపాలు తరచుగా సంభవిస్తుంటాయి. సరిగ్గా వారం క్రితం, మే 14న తూర్పు నేపాల్‌లోని సోలుకుంభు జిల్లాలో 4.6 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఆ ఘటనలో ఎటువంటి నష్టం వాటిల్లలేదని అధికారులు తెలిపారు. అంతకుముందు, ఈ ఏడాది ఫిబ్రవరి 28న టిబెట్ సరిహద్దుకు సమీపంలోని సింధుపాల్‌చోక్ జిల్లాలో 6.1 తీవ్రతతో శక్తివంతమైన భూకంపం వచ్చిన విషయం తెలిసిందే. తరచుగా వస్తున్న భూ ప్రకంపనలతో నేపాల్ ప్రజలు అప్రమత్తంగా ఉంటున్నారు.

# ఆరోగ్యకర ప్రపంచం కోసం 3 సూత్రాలు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) 'వన్ వరల్డ్ ఫర్ హెల్త్' అనే ఉమ్మడి భావనతో ఎన్నో ప్రపంచ ఆరోగ్య కార్యక్రమాలకు భారత్ సహకారాన్ని అందించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఆరోగ్యకరమైన ప్రపంచ సాధన కోసం మూడు సూత్రాలను పాటించాలని ప్రపంచ దేశాలకు ఆయన పిలుపునిచ్చారు. ఐక్య (సమ్మిళిత) భావన, సమగ్ర దృష్టి, సహకార భావంతో ప్రపంచ దేశాలు ముందుకు సాగితే ఆరోగ్యకరమైన ప్రపంచం సాకారం అవుతుందని మోదీ చెప్పారు. స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో జరుగుతున్న 78వ ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీ సదస్సును ఉద్దేశించి ఢిల్లీ నుంచి వర్చువల్‌గా భారత ప్రధాని ప్రసంగించారు. భారత్‌లో అమలవుతున్న ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సమ్మిళిత భావనకు గొప్ప నిదర్శనంగా మోదీ అభివర్ణించారు.

అది ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకమని, దాని ద్వారా భారత్‌లో 58 కోట్ల మందికి ఉచిత చికిత్సను అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ పథకాన్ని ఇటీవలే 70 ఏళ్లకుపైబడిన భారతీయులకూ విస్తరించామని మోదీ చెప్పారు. 'ఒక భూమి కోసం ఒక ఆరోగ్యం కోసం యోగా' అనే థీమ్‌తో ఈ సంవత్సరం జూన్ 21న భారత్‌లో జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాల్లో పాల్గొనాలని ప్రపంచ దేశాలకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ప్రపంచానికి యోగాను అందించిన భారతదేశం నుంచి ఈ ఆహ్వానాన్ని అందుకోవాలని కోరారు.

### - గ్లోబల్ సౌత్ దేశాలకు అండగా నిలుస్తాం

"భారతదేశం అందిపుచ్చుకున్న చాలా సాంకేతికతలను గ్లోబల్ సౌత్ దేశాలతో పంచుకోవడానికి మేం సిద్ధం. వారికి అండగా నిలుస్తాం. ఆయా దేశాల్లో ఉన్న ఆరోగ్య సమస్యల పరిష్కారానికి సాయం చేస్తాం. ఆరోగ్య రంగంలో భారత్ తీసుకొచ్చిన డిజిటలైజేషన్ విధానాలు, సాంకేతికతల వల్ల ప్రభుత్వ ఖర్చులు చాలావరకు తగ్గాయి. ఆరోగ్య అంశాల్లో ఏ దేశమూ వెనుకబడిపోకుండా చూసుకుందాం" అని మోదీ ఈసందర్భంగా పేర్కొన్నారు.

### - ఐఎన్‌బీతో ఒప్పందం- మోదీ అభినందనలు

భవిష్యత్తులో వచ్చే మహమ్మారులను ప్రపంచదేశాలు సహకారంతో ఎదుర్కోవడమే లక్ష్యంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ)కు చెందిన ఇంటర్ గవర్నమెంటల్ నెగోషియేటింగ్ బాడీ (ఐఎన్‌బీ)తో ఒప్పందంపై జరిగిన చర్చలు సక్సెస్ అయ్యాయి. ఇది గొప్ప విషయం. ఇందుకుగానూ డబ్ల్యూహెచ్‌ఓ, దాని సభ్య దేశాలను అభినందనలు అని మోదీ తెలిపారు. ఆరోగ్యకరమైన భూగ్రహాన్ని నిర్మిస్తూనే, భవిష్యత్తులో వచ్చే మహమ్మారులను సహకారంతో ఎదుర్కొనే విషయంలో ప్రపంచదేశాలకు ఉన్న ఉమ్మడి నిబద్ధతకు ఈ ఒప్పందమే నిదర్శనమన్నారు.

### - భారత్ హెల్త్ నెట్‌వర్క్ గురించి వివరించిన మోదీ

"క్యాన్సర్, మధుమేహం, అధిక రక్తపోటు వంటి వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి, వాటిని నిర్ధారించే ఆరోగ్య, వెల్‌నెస్ కేంద్రాల పెద్ద నెట్‌వర్క్ భారత్‌లో ఉంది. వేలాది మంది ప్రభుత్వ ఫార్మసిస్ట్‌లు మార్కెట్ కంటే చాలా తక్కువ ధరకే అధిక నాణ్యత కలిగిన మందులను అందిస్తున్నారు" అని భారత ప్రధాని తెలిపారు. "దేశంలో జరిగే అన్ని రకాల వ్యాక్సినేషన్లను ట్రాక్ చేయడానికి వీలుగా భారతదేశానికి ఒక డిజిటల్ వేదిక ఉంది. దాని ద్వారా మేం గర్భిణులు, పిల్లల టీకా కార్యక్రమాన్ని సులభంగా మానిటర్ చేస్తాం. టెలీ మెడిసిన్ అనేది ప్రతీ ఒక్కరిని వైద్యులకు చేరువ చేసింది. భారత్‌లో ప్రారంభించిన ఉచిత టెలీ మెడిసిన్ సేవను ఇప్పటివరకు 34కోట్ల మందికిపైగా వినియోగించారు. దేశ ప్రజల ఆరోగ్య, బీమా రికార్డులను మేం డిజిటలైజ్ చేశాం" అని మోదీ వివరించారు.

### - వేద శ్లోకంతో ప్రసంగం ముగింపు

సర్వే భవంతు సుఖిన్, సర్వే సంతు నిరామయ, సర్వే భద్రాణి పస్యంతు మా క్శిచిత్ దుఖ్‌భాగ్ భవంతే అనే వేద శ్లోకాన్ని చదివి తన ప్రసంగాన్ని మోదీ ముగించారు. అందరూ సంతోషంగా ఉండాలి. అందరి ఆరోగ్య సమస్యలూ పరిష్కారం కావాలి. అందరికీ సన్మార్గమే కనిపించాలి. ఎవ్వరూ బాధల్లో మిగిలిపోకూడదు అనేది ఆ శ్లోకం సారాంశం.

# కమిషన్ నోటీసులపై ఏం చేద్దాం.?

పీసీ ఘోష్ నేతృత్వంలోని కమిషన్ విచారణ జరుపుతోంది. ఈ క్రమంలోనే కేసీఆర్‌కు జూన్ 5న విచారణకు హాజరుకావాలని కమిషన్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్‌తో పాటు, గత ప్రభుత్వంలో కీలక బాధ్యతలు నిర్వర్తించిన హరీశ్ రావు, ప్రస్తుత బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌లకు కూడా కమిషన్ నోటీసులు పంపింది. జూన్ 6న హరీశ్ రావు, జూన్ 9న ఈటల రాజేందర్ విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో కమిషన్ స్పష్టం చేసింది.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే కాళేశ్వరం ప్రాజెక్టు పనులు జరిగాయి. ఆ ప్రభుత్వంలో హరీశ్ రావు నీటిపారుదల శాఖ మంత్రిగా, ఈటల రాజేందర్ ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ప్రాజెక్టు రూపకల్పన, నిధుల కేటాయింపు, నిర్మాణ పనుల పర్యవేక్షణ వంటి అంశాల్లో వీరి పాత్ర కీలకంగా ఉంది. ఈ నేపథ్యంలోనే కమిషన్ నోటీసులు జారీ చేసి, వారి నుంచి వివరణ తీసుకోనుంది. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటనతో పాటు, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలోనూ నాణ్యతా లోపాలు న్నాయన్న ఆరోపణలు వచ్చాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో న్యాయ విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి ఈ కమిషన్ ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణ, డిజైన్, నాణ్యత నియంత్రణ, చెల్లింపులు, అకౌంట్స్ వంటి అంశాలపై దృష్టి సారించింది. నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు సహా పలువురిని ఇదివరకే విచారించి, వారి నుంచి వివరాలు సేకరించింది.

# చట్టం ముందు అందరూ సమానమే

నోటీసులు జారీ చేయడం తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ అంశంపై తెలంగాణ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పందిస్తూ, కేసీఆర్ విచారణకు హాజరుకావాలని, చట్టం ముందు అందరూ సమానమేనని పేర్కొన్నారు. పెద్దపల్లిలో మంగళవారం నాడు విలేకరులతో ఆయన మాట్లాడుతూ, "నోటీసులు ఇప్పుడే జారీ అయ్యాయి కదా.. ఆయన (కేసీఆర్) విచారణకు హాజరవుతారనే భావిస్తున్నాను. ఒకవేళ తప్పు చేయకపోతే భయపడాల్సిన అవసరం ఏముంది?" అని బీఆర్ఎస్ అధినేతను సూటిగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా, కాళేశ్వరం విషయంలో గతంలో తనపై కేసీఆర్ ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టిందని, ఆ కేసులను ఎనిమిదేళ్ల పాటు ఎదుర్కొన్నానని మంత్రి గుర్తు చేసుకున్నారు. తన తప్పేమీ లేదని చివరికి కోర్టు ఆ కేసును కొట్టివేసిందని ఆయన వివరించారు.

# రోహింగ్యాల వలసలతో పెను ముప్పు

వలస వచ్చారని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. మయన్మార్‌కు చెందిన ఈ రోహింగ్యాల వలసల వల్ల స్థానిక యువత తీవ్రంగా నష్టపోతోందని, వారికి దక్కాల్సిన ఉద్యోగావకాశాలు చేజారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో స్థానికులకే ఉద్యోగాలు దక్కాలన్నది ఎప్పటినుంచో ఉన్న ప్రధాన డిమాండ్. తెలంగాణ ఉద్యమంలోనూ ఇది కీలక నినాదం. కానీ, దేశ సరిహద్దులు దాటి వచ్చిన రోహింగ్యాలు ఇక్కడే తిష్టవేసి, మన యువత ఉపాధిని దెబ్బతీస్తున్నారు" అని పవన్ పేర్కొన్నారు. వారికి మన దేశంలో స్థిరపడేందుకు అవసరమైన గుర్తింపు కార్డులు ఎలా లభిస్తున్నాయన్న దానిపై ఆయన తీవ్ర సందేహాలు వ్యక్తం చేశారు. "మన వ్యవస్థలోని కొందరు వ్యక్తులు వారికి సహకరించడం వల్లే ఇది సాధ్యమవుతోంది. దీనిపై లోతైన విచారణ జరగాలి. రోహింగ్యాలు మన పౌరులుగా మారి, మన అవకాశాలను ఎలా కొల్లగొడుతున్నారనే దానిపై ప్రజల్లో చైతన్యం రావాలి," అని ఆయన అన్నారు. ఈ వలసల వల్ల కేవలం నిరుద్యోగమే కాకుండా, అంతర్గత భద్రతకు కూడా ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రోహింగ్యాలు స్థానికులుగా మారడానికి సహకరిస్తున్న యంత్రాంగంపై కఠిన నిఘా ఉంచాలని, అంతర్గత భద్రత విషయంలో మరిన్ని పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా తాను పోలీసు ఉన్నతాధికారులకు లేఖ కూడా రాసినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ సమస్య తీవ్రతను గుర్తించి, తక్షణమే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.

## మిర్చి యార్డులో లైసెన్స్ మంజూరు పై

# సమగ్ర విచారణ జరపాలి

**- ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు(ప్రశ్న న్యూస్)మిర్చి యార్డులో వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలు ప్రధానంగా మంజూరు అయిన లైసెన్స్ గురించి సమగ్ర విచారణ జరిపించాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. మంగళవారం గుంటూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ వైసీపీ హయాంలో ఆ పార్టీ నేతలు అక్రమాలకు అడ్డాగా చేసుకొని కోట్లు దోచుకున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఘాటుగా విమర్శించారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద మార్కెట్ యార్డు అయిన గుంటూరు మిర్చి యార్డు అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిందని, వైసీపీ నేతలు ఇష్టానుసారం దోచుకుని తిన్నారన్నారు. ఇప్పటికే 683 లైసెన్సులు ఉన్నాయని, వైసిపి హయాంలో 200 లైసెన్సుసులు అర్హత లేని వారికి ఇచ్చారన్నారు. దీనిని బినామీ పేర్లతో ఒక్కోటి 20లక్షలకు అమ్ముకున్నారన్నారు. అదే కాకుండా గడిచిన 5ఏళ్లలో వివిధ రూపాల్లో దోచుకున్నారు. అవినీతిని కూకటి వేళ్ళతో పెకిలించి వేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డిపై

# మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఫైర్

సాగర్ హాలియా లోని తన నివాసంలో నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ మీడియాతో మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి రాజ్యమేలుతుందని, అన్నం పెట్టే రైతన్నను పక్కకు పెట్టి అందాల పోటీలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి పై ఫైర్ అయ్యారు నోముల భగత్.సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక కెసిఆర్ ఆనవాళ్లను తుడిపేస్తానని నేడు ప్రపంచ సుందరిమణులకు కెసిఆర్ నిర్మించిన అద్భుత కట్టడాలైన బుద్ధవనం, యాదాద్రి, సెక్రటేరియ ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిపోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు.అనంతరం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డినీ కూడా విమర్శించారు.ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఆంధ్ర నుంచి తెలంగాణకు వడ్లను తీసుకొచ్చి ప్రభుత్వాలయానికి గండి కొడుతున్న అక్రమార్కుల్లో తన సామాజిక వర్గానికి చెందిన పెద్దలను పక్కకు పెట్టి బలహీన వర్గాలకు చెందిన వారిపైనే కేసులు చేయడం విడ్డూరమని ధాన్యం కొనుగోలులో పూర్తి విచారణ జరిపించి నిజమైన అక్రమార్కులను గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనియెడల రైతుల పక్షాన పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# నాటు పడవ బోల్తా..ఒకరు గల్లంతు

**కాకినాడ** యు.కొత్తపల్లి మండలం, ఉప్పాడ తీరంలో నాటు పడవ బోల్తా పడింది. ఉప్పాడ తీరం నుండి ముగ్గురు వ్యక్తులు నాటు పడవ పై సముద్రం మధ్యలో ఉన్న హోప్ హైలాండ్ కు వెళ్తుండగా కెరటాల తాకిడికి పడవ బోల్తా పడింది. ఇద్దరు వ్యక్తులు ఈదుకుంటూ సురక్షితంగా హోప్ ఐలాండ్ చేరుకున్నారు. ఈ ప్రమాదంలో మెరుగు శ్యామ్(20) అనే యువకుడు గల్లంతు అయ్యాడు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## పుష్కరాల్లో సరస్వతి నవరత్నమాల

# హారతి నేటినుండి ప్రత్యక్ష ప్రసారం

**హైదరాబాద్ :** భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాల్లో ప్రత్యేక ఆకర్షణగా ఉన్న సరస్వతి నవరత్నమాల హారతి ఘట్టాన్ని ప్రతీ రోజూ ప్రత్యక్ష ప్రసారం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఆదేశాలమేరకు నేటి నుండి ఈ హారతికార్యక్రమాన్ని లైవ్ కవరేజి చేస్తారు. ప్రతీ రోజు సాయంత్రం నిర్వహించే సరస్వతి హారతిని ఇవ్వడానికి, కాశీలో అత్యంత ప్రజాదరణ పొందిన గంగా హారతినిచ్చే పండితులను ప్రత్యేకంగా ప్రభుత్వం పిలిపించింది.

దాదాపు అరగంట పాటు సాగే సరస్వతి నవరత్నమాల హారతిలో తొమ్మిది ప్రత్యేక హారతులను ఇస్తారు. సరస్వతి నవరత్నమాల స్తోత్రంతో తొమ్మిది హారతులు
ఓంకార హారతి..సర్వ దోష నివారిణి నాగ హారతి – సర్పదోషాని పోగొట్టి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుంది పంచ హారతి – దీర్ఘాయుష్షుకు సూర్య హారతి రోగాలను మాపి ఆరోగ్యాన్ని ఇస్తుంది. చంద్ర హారతి – పాడి పంటలను, మన: శాంతినిస్తుంది. నంది హారతి – ధర్మ బుద్ధిని, శక్తిని, విద్య బుద్ధినిస్తుంది. సింహ హారతి. నాయకత్వాన్ని ధైర్యాన్నిస్తుంది. కుంభ హారతి –సంపదను ఇచ్చి, కోటి సుఖాలను అందిస్తుంది. నక్షత్ర హారతి – నిర్మలమైన మనస్సును, కీర్తిని అందిస్తుంది.

## ఆటోను ఢీకొన్న ట్రావెల్స్ బస్సు..

# పలువురికి గాయాలు

**భీమడోలు** కూలీలను తీసుకువెళుతున్న ఆటోను రోడ్డు ప్రక్కన నిలుపుదల చేసి వారిని దింపుతున్న సమయంలో శ్రీకర ట్రావెల్స్కు చెందిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఈ ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో పదిమందికి స్వల్ప గాయాలు కాగా నలుగురికి గాయాలయ్యాయి. వెంటనే 108 సిబ్బంది క్షతగాత్రులను భీమడోలు పిహెచ్సికి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు భీమడోలు సిఐ విల్సన్ ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

## సంపాదకీయం

# ఎంబసీ నుంచే పాకీ పనులు

రాయబార కార్యాలయం పేరుతో పాక్ చేసిన పాకీ పనులు అన్నీఇన్నీకావు. భారత్‌లోని ఈ రాయబార కార్యాలయాన్నే ఒక గూఢచర్య హబ్‌గా పాక్ వాడేసింది. తన కార్యకాలాపాలన్నీ ఇక్కడి నుంచే నిర్వహించసాగింది. భారతదేశం-పాకిస్తాన్ ఉద్రిక్తతల తర్వాత దేశంలో అరెస్టయిన గూఢచారులలో ఎక్కువ మంది న్యూఢిల్లీలోని పాకిస్తాన్ రాయబార కార్యాలయాన్ని సంప్రదించినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి.భారత నిఘా సంస్థలు హర్యానాలో ఒక మహిళా యూట్యూబర్, ఒక కళాశాల విద్యార్థిని అరెస్టు చేసి, ఒక గూఢచర్య నెట్‌వర్క్‌ను ఛేదించాయి. ఇద్దరూ పాకిస్తాన్ ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్ కు రహస్య సైనిక సమాచారాన్ని లీక్ చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ప్రధాన నిందితురాలు జ్యోతి మల్హోత్రా అలియాస్ జ్యోతి రాణిని హిసార్‌లో అరెస్టు చేశారు. ఆమె 3,77,000 కంటే ఎక్కువ మంది సబ్‌స్క్రైబర్‌లతో "ట్రావెల్ విత్ జో" అనే యూట్యూబ్ ట్రావెల్ వ్లాగ్‌ను నడుపుతోంది.2023లో ట్రావెల్ కంటెంట్ క్రియేషన్ ముసుగులో జ్యోతి పాకిస్తాన్‌ను సందర్శించిందని, కానీ పాకిస్తాన్ హైకమిషన్ అధికారి అహ్సన్-ఉర్-రహీం అలియాస్ డానిష్‌తో పరిచయంతో ఆమె తప్పుదారిలో నడిచినట్లు సమాచారం. అతనే ఆమెకు ఐఎస్ఐ కార్యకర్తలతో పరిచయం చేసినట్లు అధికారులు ఆరోపిస్తున్నారు. డానిష్‌ను గతంలో భారతదేశం నుండి బహిష్కరించారు. గూఢచర్య కార్యకలాపాలకు పాల్పడినందుకు పర్సనాలిటీ నాన్ గ్రాటాగా ప్రకటించారు. కాగా జ్యోతి పాకిస్తాన్‌కు ఆమె అనేకసార్లు వెళ్ళిన సమయంలో పాకిస్తాన్ నిఘా అధికారులను కలుసుకుని, భారత సైనిక స్థావరాలు, కదలికలపై సున్నితమైన సమాచారాన్ని వారికి అందించడం ప్రారంభించిందని తెలుస్తోంది. జ్యోతి మల్హోత్ర కమ్యూనికేషన్‌ను నిర్వహించడానికి వాట్సాప్, టెలిగ్రామ్, స్నాప్‌చాట్ వంటి ఎన్‌క్రిప్టెడ్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించిందని, గుర్తింపును నివారించడానికి తన ఫోన్‌లో నకిలీ పేర్లతో ఐఎస్ఐ పరిచయాలను కూడా నిల్వ చేసిందని ఆరోపించారు. ఆపాకిస్తాన్ పర్యటనకు సంబంధించిన వీడియోలు ఆమె యూట్యూబ్ ఛానెల్‌లో అందుబాటులో ఉన్నాయి. పెరుగుతున్న పాకిస్తాని గూఢచారుల అరెస్టుల సంఖ్య ప్రస్తుతం తీవ్ర చర్చణీయాంశంగా మారింది. ఇప్పటి వరకూ పాకిస్తాని గూఢచారులు 14 మందిని కేంద్ర రక్షణా దళం అరెస్ట్ చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ సైనిక ఉద్రిక్తతల తరువాత అనుమానిత పాకిస్తానీ గూఢచారుల పై ఖటిన చర్యలు తీసుకుంటున్న కేంద్రం ఉపక్రమించింది. పాకిస్తాన్ తరపున గూఢచర్యం చేయడం, భారత సైనిక సమాచారాన్ని పాకిస్తాన్ అధికారులకు చేరవేయడం వంటి ఆరోపణలపై మూడు రాష్ట్రాల నుంచి మొత్తం14 మందిని అరెస్టు చేసినట్లు కేంద్రం వెల్లడించింది. ఈ 14 మంది గూఢచారులు హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌కి చెందిన వారికిగా గుర్తించారు. గూఢచర్యానికి హబ్‌గా ఢిల్లీలోని పాకిస్తాన్ రాయబార కార్యాలయం మారడం మరో విశేషం. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతదేశంలో పట్టుబడిన పాకిస్తానీ గూఢచారులందరిలో, చాలా మందికి పాకిస్తాన్ రాయబార కార్యాలయంతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. రాయబార కార్యాలయం పేరుతో భారత్‌లో ఒక గూఢచర్య హబ్‌ను పాక్ ఏర్పాటు చేసి, తన కార్యకాలాపాలు నిర్వహించసాగింది. భారతదేశం-పాకిస్తాన్ ఉద్రిక్తతల తర్వాత భారతదేశంలో అరెస్టయిన గూఢచారులలో ఎక్కువ మంది న్యూఢిల్లీలోని పాకిస్తాన్ రాయబార కార్యాలయాన్ని సంప్రదించిన తర్వాత గూఢచారులుగా మారినట్లు గుర్తించారు. పాకిస్తాన్ వీసా, పాకిస్తాన్ పౌరసత్వం, డబ్బు సులభంగా లభిస్తాయని హామీ ఇవ్వడంతో గూఢచర్యానికి నిందితులు సిద్ధమైనట్లు తెలుస్తుంది. పాకిస్తాన్ ఐఎస్ఐ నిఘా వర్గాలకు చేరవేసిన సమాచారం, ఉగ్రవాదులతో సంబంధాలు, నగదు లావాదేవీలు సహా పహల్గామ్ ఉగ్రదాడి కోణాల్లో గూఢచర్యానికి పాల్పడిన వారిని దర్యాప్తు సంస్థలు పలు కోణాల్లో ప్రశ్నిస్తున్నారు.హర్యానాలోని హిసార్‌కు చెందిన యూట్యూబర్ అయిన జ్యోతి మల్హోత్రా, పాకిస్తాన్ వీసా, పాక్ స్పాన్సర్ చేసిన ట్రిప్పులు డబ్బుతో ఆకర్షితురాలై పాకిస్తాన్ రాయబార కార్యాలయంలోని ఉద్యోగి డానిష్‌తో పరిచయం ఏర్పడింది. భారతదేశ రహస్య సమాచారాన్ని పాకిస్తాన్‌కు పంపారని, తన ట్రావెల్ బ్లాగులు, వీడియోల ద్వారా పాకిస్తాన్‌కు సమాచారాన్ని చేరవేసినట్లు ఆరోపణలు వచ్చాయి.దేవిందర్ సింగ్ ? హర్యానాలోని కైతాల్ నుంచి అరెస్టు. పాకిస్తాన్ రాయబార కార్యాలయ సిబ్బంది డబ్బుతోపాటు అందమైన అమ్మాయిలను కలవడం వంటి ఆఫర్లతో ఆకర్షించబడ్డాడు. పాకిస్తాన్ కు మతపరమైన పర్యటన సందర్భంగా హనీట్రాప్ బాధితుడు ఇతడు. భారత సైనిక స్థావరాల గురించి సమాచారాన్ని పాకిస్తాన్ కు పంపినట్లు ఆరోపణలు వచ్చాయి.షాజాద్ ? యూపీలోని మొరాదాబాద్ నుంచి అరెస్టు. ఐఎస్ఐ ఏజెంట్ల ద్వారా పాక్ ఎంబసీ అధికారులతో పరిచయం. వ్యాపారవేత్త ముసుగులో సులభమైన పాకిస్తానీ వీసా, డబ్బుకోసం గూఢచర్యానికి పాల్పడ్డట్టు ఆరోపణలు వచ్చాయి.హర్యానాలోని నుహ్ కు చెందిన అర్మాన్.. పాకిస్తాన్ ఎంబసీ ఉద్యోగులు ఆసిఫ్ బిలోచ్, జాఫర్‌లు డబ్బు పాకిస్తాన్ వీసాతో అర్మాన్ ను ప్రలోభ పెట్టినట్లు గుర్తింపు. నోమన్ ఇలాహి ? యుపిలోని కైరానా నివాసి. హర్యానాలోని పానిపట్‌లో అరెస్టు చేశారు.

పాకిస్తాన్ రాయబార కార్యాలయ ఉద్యోగులు అతన్ని కైరానాకు చెందిన ఉగ్రవాది ఇక్బాల్ కానాకు పరిచయం చేశారు. డబ్బు దురాశ కోసం యువతను ఐఎస్ఐ ఎజెండాతో అనుసంధానించే పని. పాకిస్తానీ ఏజెంట్లకు డబ్బు అందించే మధ్యవర్తి ఇతడు.గజాలా- ఆమె పంజాబ్‌లోని మలేర్‌కోట్లాకు చెందినది. పాకిస్తాన్ రాయబార కార్యాలయంలో ఉద్యోగి అయిన డానిష్, వితంతువు గజాలానువివాహం, ప్రేమ ఉచ్చులో బంధించి.. భారతదేశం అంతటా ఉన్న ఐఎస్ఐ ఏజెంట్లకు డబ్బు పంపించేవాడు.యాసిన్ మొహమ్మద్- అతను పంజాబ్ లోని మాలెర్ కోట్లా నివాసి. పాక్ రాయబార కార్యాలయ అధికారి డానిష్ సూచనల మేరకు పాక్ వీసా కోరుకునే వ్యక్తులను గూఢచర్యం చేయడానికి ప్రేరేపించాడు.మహ్మద్ తారిఫ్ ? హర్యానాలోని నుహ్‌లో అరెస్టు అయ్యాడు. పాకిస్తాన్ ఎంబసీ ఉద్యోగులు ఆసిఫ్ బిలోచ్, జాఫర్‌లు ఇచ్చే డబ్బు, పాకిస్తాన్ వీసాతో ఆకర్షితుడయ్యాడు.పంచకుల నుంచి గుర్తు తెలియని మరో నిందితుడిని అరెస్టు చేశారు.

# అటు భద్రాద్రి.. ఇటు పాపికొండలు

- పర్యాటక సందడి షురూ - శైవక్షేత్రాల సందర్శనకు చలో
- సిటీ టూర్.. అనంతగిరి పర్యటన
- తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రత్యేక ప్యాకేజీలు





పర్యాటక సందడి తిరిగి మొదలైంది. కోవిడ్ కారణంగా చాలా కాలంగా ఇళ్లకే పరిమితమైన నగరవాసులు కాలక్షేపం కోసం పర్యటనలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ పర్యాటకుల అభిరుచికి అనుగుణమైన ప్యాకేజీలను రూపొందించింది. నగరంలోని చారిత్రక, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ఏసీ, నాన్ ఏసీ బస్సుల్లో హైదరాబాద్‌ను సందర్శించే సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది.



**ప్రకృతి ఒడిలో..** పాపికొండల యాత్ర: ఇది ప్రతి శుక్రవారం ఉంటుంది. రాత్రి 8.30 గంటలకు బయలుదేరుతారు. శనివారం ఉదయం భద్రాద్రికి చేరుకుంటారు. శ్రీరాముడి దర్శనం అనంతరం పర్ణశాలకు వెళ్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం పాపికొండలకు వెళ్తారు. రాత్రికి కొల్లూరులోని బ్యాంబూ హట్స్‌లో బస ఉంటుంది. మరుసటి రోజు బయలుదేరి తిరిగి నగరానికి చేరుకుంటారు. పెద్దవారికి చార్జీ రూ.4,594 ఉంటుంది. పిల్లలకు ఇందులో 80 శాతం వరకు చార్జీ ఉంటుంది.

**ఆధ్యాత్మికం.. రమణీయం..** అనంతగిరిహిల్స్: వికారాబాద్ సమీపంలోని అద్భుతమైన పర్యాటక ప్రాంతం అనంతగిరి విహారం కోసం నగరం నుంచి ఉదయం 9 గంటలకు బయల్దేరి రాత్రి 8 గంటలకు తిరిగి చేరుకుంటారు. అనంతగిరి కొండల్లో రమణీయమైన ప్రకృతిని ఆస్వాదించడంతో పాటు, పద్మనాభస్వామి ఆలయాన్ని సందర్శించవచ్చు. ఈ టూర్ కోసం పెద్దవారికి రూ.900, పిల్లలకు రూ.720 చొప్పున చార్జీ ఉంటుంది.

**సిటీ టూరు.. బోటు షికారు..** సిటీ టూర్‌లో భాగంగా బిర్లా టెంపుల్, నిజామ్ మ్యూజియం, చౌమొహల్లా ప్యాలెస్, చార్మినార్ (బయట నుంచి మాత్రమే), జూపార్కు, తారామతి బారాదరి, గోల్కొండ తదితర పర్యాటక ప్రాంతాలను సందర్శించవచ్చు.ఈ పర్యటన కోసం ఏసీ వాహనాల్లో రూ.350, నాన్ ఏసీ వాహనాల్లో రూ.250 వరకు చార్జీ ఉంటుంది. పర్యటనలో భాగంగా టిఫిన్, భోజనం, వివిధ ప్రాంతాల్లో సందర్శన టికెట్ల రుసుము పర్యాటకులే చెల్లించాల్సి ఉంటుంది. రవాణా సదుపాయాన్ని మాత్రమే పర్యాటక అభివృద్ధి సంస్థ కల్పిస్తుంది. హుస్సేన్‌సాగర్‌లో బోటు షికారు కూడా అందుబాటులోకి తెచ్చారు.కాకతీయ రీజియన్ యాత్ర: ఉదయం 9.30 గంటలకు హైదరాబాద్ నుంచి బస్సు బయలుదేరుతుంది. 2వ రోజు రాత్రి 9 గంటలకు తిరిగి చేరుకుంటారు. కాళేశ్వరం, రామప్ప, వేయిస్తంభాల గుడి, యాదాద్రి, కీసర తదితర పుణ్యక్షేత్రాల సందర్శన ఉంటుంది. పెద్దవారికి రూ.1,550, పిల్లలకు రూ.1,320 చొప్పున చార్జీ ఉంటుంది.

**శైవ క్షేత్రాల సందర్శన..**

శాతవాహన యాత్ర: ఈ పర్యటన కోసం నగరం నుంచి ప్రతి సోమవారం ఉదయం 7 గంటలకు బయలుదేరి తిరిగి రాత్రి 10 గంటలకు చేరుకుంటారు. వేములవాడ, కొండగట్టు, ధర్మపురి తదితర ఆలయాల సందర్శన ఉంటుంది. బస్సు చార్జీ పెద్దవారికి రూ.1300, పిల్లలకు రూ.1040 చొప్పున ఉంటుంది. ఆలయ ప్రవేశ రుసుము, భోజనం వంటివి పర్యాటకులే ఏర్పాటు చేసుకోవాలి.

పంచారామాలకు: ఆంధ్రప్రదేశ్‌లోని పంచారామాలకు కూడా హైదరాబాద్ నుంచి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. ఇది 3 రోజుల పాటు ఉంటుంది. ఉదయం 9 గంటలకు బయల్దేరి 3వ రోజు ఉదయం 7 గంటలకు తిరిగి నగరానికి చేరుకుంటారు. అమరావతి, పాలకొల్లు, భీమవరం, ద్రాక్షారామం, సామర్లకోట క్షేత్రాలను సందర్శించవచ్చు. పెద్దవారికి రూ.3,500, పిల్లలకు రూ.2,800 చొప్పున చార్జీలు ఉంటాయి.

**బుకింగ్ ఇలా..** ఈ పర్యటనల కోసం తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.ఆన్‌లైన్‌లోనే టికెట్లు బుక్ చేసుకోవచ్చు.





# జుట్టు తెల్లబడకుండా చేసే 5 ఆహారాలు

## - ఓ లుక్కేయండి



వయసు పెరిగే కొద్దీ జుట్టు నెరవడం అనేది ఒక సహజ ప్రక్రియ. అయితే, కొందరు ఈ మార్పును ఇష్టపడినా, చాలామంది తమ సహజమైన జుట్టు రంగును మరికొంత కాలం కాపాడుకోవాలని ఆశిస్తారు. ఇక్కడ శుభవార్త ఏమిటంటే, మనం తీసుకునే ఆహారం జుట్టు నెరిసే వేగాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తుంది. జుట్టు రంగుకు కారణం మెలనిన్ అనే వర్ణద్రవ్యం. ఇది మెలనోసైట్లు అనే కణాల ద్వారా ఉత్పత్తి అవుతుంది. వయసు పైబడే కొద్దీ ఈ కణాలు తక్కువ మెలనిన్‌ను ఉత్పత్తి చేస్తాయి, ఫలితంగా జుట్టు నెరిసిపోతుంది లేదా తెల్లబడుతుంది. అయితే, పోషకాహార లోపాలు, ఆక్సిడేటివ్ స్ట్రెస్ వంటి అంశాలు కూడా ఈ ప్రక్రియను వేగవంతం చేస్తాయి. ఈ నేపథ్యంలో, కొన్ని ప్రత్యేక ఆహారాలు జుట్టు అకాల నెరపును ఆలస్యం చేయడంలో సహాయపడతాయని నిపుణులు సూచిస్తున్నారు.

### - ఉసిరి

తరతరాలుగా భారతీయ ఇళ్లలో ఉసిరికాయను జుట్టు సంరక్షణకు వాడుతున్నారు. దీనికి బలమైన కారణాలే ఉన్నాయి. ఈ చిన్న ఆకుపచ్చ కాయ విటమిన్ సి మరియు యాంటీఆక్సిడెంట్లకు పవర్‌హౌస్ లాంటిది. ఇవి రెండూ అకాల నెరపుకు ప్రధాన కారణమైన ఆక్సిడేటివ్ ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కొంటాయి. అంతేకాకుండా, ఉసిరి జుట్టు కణాల పునరుత్పత్తికి మరియు మెలనిన్ ఉత్పత్తిని మెరుగుపరచడానికి కూడా దోహదపడుతుంది. ఉదయాన్నే తాజా ఉసిరి రసం తాగడం, ఎండిన ఉసిరి పొడిని తేనెతో తీసుకోవడం లేదా ఊరగాయ రూపంలో భోజనంతో పాటు తినడం వంటి అనేక విధాలుగా దీనిని ఆహారంలో చేర్చుకోవచ్చు. ఉసిరి రసాన్ని కలబంద రసంతో కలిపి తాగితే జుట్టుకు రెట్టింపు ప్రయోజనాలు కలుగుతాయని కొందరు నిపుణులు చెబుతున్నారు.

### - ముదురు ఆకుపచ్చ కూరగాయలు

పాలకూర, కాలే, మునగాకు వంటి ముదురు ఆకుపచ్చ కూరగాయలలో ఫోలేట్, ఐరన్, మరియు విటమిన్ బి12, బి9 (ఫోలిక్ యాసిడ్) వంటి బి విటమిన్లు సమృద్ధిగా లభిస్తాయి. ఈ పోషకాలు ఆరోగ్యకరమైన జుట్టు వర్ణద్రవ్యం ఉత్పత్తికి చాలా అవసరం. ముఖ్యంగా విటమిన్ బి12 లోపం, చిన్న వయసులోనే జుట్టు నెరవడానికి ఒక ముఖ్య కారణంగా గుర్తించబడింది. ఉదయం పూట స్మూతీలో కొద్దిగా పాలకూర కలపడం, వెల్లుల్లితో కాలేను వేయించి తినడం, లేదా పప్పు లేదా సూప్‌లలో మునగాకు పొడిని చేర్చడం ద్వారా వీటిని సులభంగా తీసుకోవచ్చు. ఈ ఆకుకూరలలో ఉండే క్లోరోఫిల్ శరీరాన్ని డిటాక్సిఫై చేయడానికి మరియు తల మాడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి కూడా ఉపయోగపడుతుంది.

### - గింజపప్పులు మరియు విత్తనాలు

బాదం, వాల్‌నట్స్, అవిసె గింజలు, మరియు పొద్దుతిరుగుడు విత్తనాలలో కాపర్, జింక్, మరియు ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు మెలనిన్ ఉత్పత్తికి మద్దతు ఇవ్వడమే కాకుండా, జుట్టు యొక్క బలాన్ని మరియు మెరుపును కాపాడతాయి. ముఖ్యంగా, కాపర్ మీ శరీరంలో మెలనిన్ ఉత్పత్తి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. కాపర్ లోపం వల్ల వర్ణద్రవ్యం తగ్గి, జుట్టు త్వరగా నెరిసిపోయే అవకాశం ఉంది. వీటిని మధ్యాహ్న చిరుతిండిగా లేదా సలాడ్లు మరియు స్మూతీలపై చల్లుకుని తినవచ్చు. అయితే, అధిక కేలరీలు చేరకుండా రోజుకు ఒక చిన్న గుప్పెడు మాత్రమే తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

### - గుడ్లు

జుట్టు ఆరోగ్యానికి దగ్గరి సంబంధం ఉన్న విటమిన్ బి12 మరియు బయోటిన్‌లకు గుడ్లు ఉత్తమ సహజ వనరులలో ఒకటి. విటమిన్ బి12 లోపం, ముఖ్యంగా శాకాహారులలో, త్వరగా జుట్టు నెరవడానికి అత్యంత సాధారణ కారణాలలో ఒకటిగా చెప్పవచ్చు, ఎందుకంటే ఈ విటమిన్ ప్రధానంగా జంతు సంబంధిత ఉత్పత్తులలో లభిస్తుంది. మరోవైపు, బయోటిన్ కెరాటిన్ ఉత్పత్తికి మద్దతు ఇస్తుంది. కెరాటిన్ అనేది మీ జుట్టును తయారుచేసే ప్రోటీన్, ఇది వెంట్రుకల కుదుళ్లను బలోపేతం చేయడానికి మరియు రంగు తగ్గడాన్ని ఆలస్యం చేయడానికి సహాయపడుతుంది. ఉడికించిన, వేయించిన, పోచ్ చేసిన లేదా ఆమ్లెట్ రూపంలో గుడ్లను ఏ భోజనంలోనైనా సులభంగా చేర్చుకోవచ్చు. గుడ్లు లేదా మాంసం తినని శాకాహారులు, బి12 తో బలవర్థకం చేసిన వృక్ష ఆధారిత పాలను లేదా వైద్యుడిని సంప్రదించిన తర్వాత సప్లిమెంట్లను పరిగణించవచ్చు.

### - బెర్రీ పండ్లు

బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు, రాస్ప్‌బెర్రీలు, మరియు బ్లాక్‌బెర్రీలు వంటి బెర్రీ పండ్లలో యాంటీఆక్సిడెంట్లు, ముఖ్యంగా విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఇవి జుట్టు కుదుళ్ల మరియు మెలనోసైట్‌లకు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని ఎదుర్కోవడంలో సహాయపడతాయి. ఇవి శరీరం ఐరన్‌ను మరింత సమర్థవంతంగా గ్రహించడానికి కూడా సహాయపడతాయి (ముఖ్యంగా మొక్కల ఆధారిత వనరుల నుండి), తద్వారా తలకు మెరుగైన రక్త ప్రసరణను అందించి పోషకాలను చేరవేస్తాయి. ఇది మొత్తం జుట్టు ఆరోగ్యాన్ని మరియు వర్ణద్రవ్యం నిలుపుదలని ప్రోత్సహిస్తుంది. బెర్రీలను మీ పెరుగు, ఓట్‌మీల్‌లో కలపవచ్చు లేదా చిరుతిండిగా కూడా తినవచ్చు. విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తికి కూడా సహాయపడుతుంది, ఇది జుట్టును బలంగా మరియు మృదువుగా ఉంచుతుంది.

### - ఇతర ముఖ్యమైన ఆహారాలు

పైన చెప్పిన ఐదు ఆహారాలు ప్రధానమైనవి అయినప్పటికీ, కాలేయం (లివర్), క్యారెట్లు, మరియు నల్ల నువ్వులు వంటివి కూడా ప్రస్తావించదగినవి. కాలేయంలో కాపర్ మరియు బి12 సమృద్ధిగా ఉంటాయి. క్యారెట్లలో విటమిన్ ఎ అధికంగా ఉండి, తల మాడును ఆరోగ్యంగా ఉంచుతుంది. నల్ల నువ్వులను ఆయుర్వేదంలో అకాల నెరపు నివారణకు ఉపయోగిస్తారు.

ముగింపుగా, వయసు లేదా జన్యుపరమైన కారణాలను మనం ఆపలేకపోయినా, సరైన పోషకాలతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా మన జుట్టును లోపలి నుండి బలోపేతం చేసుకోవచ్చు. యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, మరియు ఖనిజాలతో కూడిన ఆహారం జుట్టు నెరవడాన్ని ఆలస్యం చేయడంలో ఎంతగానో సహాయపడుతుంది. కాబట్టి, హెయిర్ డై వైపు చూసే ముందు, మీ ప్లేట్‌లోని ఆహారంపై ఓ లుక్కేయడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

## ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ల సమ్మెపై మంత్రి జోక్యం చేసుకోవాలి

**సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్..**



మంథని ( ప్రశ్న న్యూస్) ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్లు న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత రెండు రోజులుగా సమ్మె చేస్తున్నారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెల సురేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య సమ్మెకు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ. అద్దె బస్సు డ్రైవర్లు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని అగ్రిమెంట్ ప్రకారం వేతనాలు పెంచాలని రెండు జతల దుస్తులు ఇవ్వాలని అందరికీ ఉచిత బస్సు పాసులు అందించాలని కనీస డిమాండ్లతో సమ్మె చేస్తున్నారని ఉచిత బస్సు సౌకర్యం వచ్చిన తర్వాత డ్రైవర్లపై భారాలు పడుతున్నాయని అగ్రిమెంట్ గడువు పూర్తయిన అద్దె బస్సుల యజమాన్యాలు వేతనాలు పెంచడం లేదని డ్రైవర్లు చాలీచాలని వేతనాలతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు డ్రైవర్లు సమ్మెలో ఉంటే సరస్వతి పుష్కరాలకు వచ్చే ప్రజానీకం తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటారని మంథని ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ల సమస్యలను పరిగణలోకి తీసుకొని సరస్వతి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సమ్మెపై జోక్యం చేసుకొని సమ్మెను విరమింపచేయాలని అలాగే ఆర్టీసీ యాజమాన్యం కలుగజేసుకొని అద్దె బస్సుల యజమానులను డ్రైవర్ల యూనియన్ ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించి డ్రైవర్ల సమస్యల పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లిఈ కార్యక్రమంలో అద్దె బస్సు డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు మహేష్ నాయకులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో పుట్టగొడుగుల పుట్టుకస్తున్న మైక్రో ఫైనాన్స్ సంస్థలు...

**- ఈ సంస్థలు ఎక్కడబడితే అక్కడ స్థాపించి మధ్య పేద తరగతి ప్రజలను నట్టేట ముంచుతున్నారు..**

**- బాలాజీ మైక్రో ఫైనాన్స్ అమాయక ప్రజలనే ఆసరాగ చేసుకొని ముంచుతున్నారు.**



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలోని మైక్రో ఫైనాన్స్ సంస్థలకు పర్మిషన్స్ ఉన్నాయా? వాటి పర్మిషన్ ఎవరిస్తున్నారని ఇవన్నీ తెలుసుకోకుండానే పేద మధ్యతరగతి ప్రజలు కాయ కష్టం చేసుకుని పొట్ట నింపుకొంటున్నారు. ఇలాంటివారు. ఫైనాన్స్ వారి మాయమాటల్లో పడి నమ్మి మోసపోతున్నారు. బాలాజీ ఫైనాన్స్ సంస్థ వారు డబ్బులు ఇస్తామని 5,100, డిపాజిట్ చేయాలని మరికొందరు దగ్గర 3300 రూపాయలు డబ్బులు డిపాజిట్ చేయాలని వారిని నమ్మించి డబ్బులు కట్టించుకొని. ఆఫీసు చుట్టూ ఎర్రటి ఎండలో తిప్పుకుంటూ ఆ మహిళలను ఇబ్బంది పెడుతుంటే అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. డబ్బులు అంటే పేద ప్రజలు ఆశపడి వారి వలలో పడిపోతున్నారు. ఇకనుండి అయినా ఇలాంటి సంస్థల పైన అధికారులు, పోలీస్ అధికారులు దృష్టి సాధించి వాటిపై ఒక కన్ను వేసి పేద ప్రజలకు మేలు జరిగే విధంగా చేయాలని ప్రజలు భావిస్తున్నారు, వారం, వారం కట్టే సంస్థలు కొన్ని అయితే. నెల, నెల కట్టే సంస్థలు కొన్ని వీటి రోజు ,రోజు కట్టే సంస్థలు కొన్ని వాటి బారిన పడకుండా ప్రజలను రక్షించాలని అధికారులకు విన్నవించుకుంటున్నారు. ఎండకు ఎండి వానకు తడిసి చలికి వణుకుతూ రూపాయి రూపాయి కూడా పెట్టుకుని వారి పిల్లల చదువులకు, పెండ్లి లకు వారి నిత్యావసర సామాన్లకు ఈ ఫైనాన్స్ సంస్థలో డబ్బులు పెడితే ఆ డబ్బులు అధోగాతి పాలవుతున్నాయి. గోదావరిఖనిలో బ్రాంచీలుగా అదే విధంగా మంథనిలో కూడా బ్రాంచీలుగా ఏర్పడి పేద ప్రజల నోట్లో మట్టి కొడుతున్నారు ఈ ఫైనాన్స్ సంస్థలపై ఆ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పోలీసు ఉన్నత అధికారులు దృష్టి సాధించి వారిపై కఠినమైన శిక్షలు విధించాలని వారి నుండి పేద ప్రజలను కాపాడాలని ప్రజలు మొరపెట్టుకుంటున్నారు. దాసుకుందామంటే వారి నెత్తి మీద శతగోపం పెట్టి బోర్డు తింపేస్తున్నారు. ఈ బాధ ఎవరికి చెప్పుకోవాలని ప్రజలు నెత్తి నోరు మొత్తుకుంటూ బాధపడుతున్నారు. పోలీస్ అధికారులు వీరుపై చట్టపరమైన క్రిమినల్ కేసులు పెట్టి ఇలాంటివి మళ్లీ జరగకుండా చూడాలని పేద ప్రజలు మొరపెట్టుకుంటున్నారు.

## ప్రభాకర్ పాస్టర్ సేవలు చిరస్మరణీయం

**- ఐఎంఐ సెక్రెటరీ అంకరి కుమార్**



మంథని( ప్రశ్న న్యూస్) పాస్టర్ వల్లూరి ప్రభాకర్ సేవలు చిరస్మరణీయమని ఆయన మృతి క్రైస్తవ సమాజానికి తీరని లోటు అని ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా (ఐఎంఐ) సెక్రటరీ అంకరి కుమార్ అన్నారు. మంగళవారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్ధన మందిరంలో ప్రభాకర్ పాస్టర్ కుటుంబ ఆదరణ కూడిక ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభాకర్ పాస్టర్ మంథని నియోజకవర్గ పాస్టర్ల అసోసియేషన్ కు అధ్యక్షుడిగా, సువార్త సహవాస సంఘాల కోశాధికారిగా, తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడిగా, ఐఎంఐ మంథని ఫీల్డ్ చైర్మన్ గా వివిధ క్రైస్తవ సంఘాలకు నాయకత్వం వహిస్తూ సేవలు అందించాడని ఆయనను కొనియాడారు. ఈ సందర్భంగా భువనగిరి, కరీంనగర్, కాటారం, భూపాలపల్లి, గోదావరిఖని పట్టణాల నుండి వచ్చిన పాస్టర్లు సంఘ పెద్దలు ప్రభాకర్ పాస్టర్ చేసిన సేవలను కొనియాడుతూ సాక్ష్యం చెప్పారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ పాస్టర్ సతీమణి దయామని, కూతురు ప్రజ్వల సునయన, తమ్ముడు వల్లూరి జాన్ ప్రసాద్, చెల్లెల్లు గంటపాక పుష్ప జోసెఫ్, బైరపాక ప్రేమ దేవసహాయం, కొండమడుగు సువర్ణ దినకర్, స్థానిక పాస్టర్ దూడ మహేష్, గోదావరిఖని ఫీల్డ్ చైర్మన్ వాసాల జీవరత్నం, మంథని ఫీల్డ్ చైర్మన్ నల్లభూగ ఆదాము, పాస్టర్లు కంపల్లి దాస్, మంథని మార్క్, రాజ్ కుమార్, రాజేష్, సామెల్, కోటేష్, సంఘ పెద్దలు ఎం కే జోసెఫ్, మంథని ప్రసాద్, అందే రమేష్, చింతకుంట్ల ప్రేమ్ కుమార్, దాసరి సదానందం, రామగిరి కుమార్, ఈర్ల సదా నందంతో పాటు స్త్రీల కమిటీ నాయకులు హేమలత, పద్మజ, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తోడ్పడుతుంది

**- వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్**





వేములవాడ, (ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గం, చందుర్తి మండలం లో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. పేదల సొంతింటి కల ను ప్రజా ప్రభుత్వం నెర వేరుస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చందుర్తి మండలం లో రెండో విడత క్రింద 503 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదలకు ఇచ్చిన మాట ప్రకారం సొంత స్థలం ఉన్న నిరుపేదలను గుర్తించి మొదటి విడత లో చందుర్తి మండలంలో 503 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను వంచనకు గురి చేశారని అన్నారు. గత ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించామని గుర్తు చేశారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, రైతులకు 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40% డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల చేపట్టామని అన్నారు. గతంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాళ్ళ కోతలు ఉండేవని, నేడు ఎక్కడా కోతలు లేకుండా పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారులకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని అన్నారు. పేదల సొంతింటి కలను రేవంత్ సర్కారు నెరవేరుస్తుందన్నారు. 400 చదరపు ఫీట్లు నుంచి 600 చదరపు ఫీట్లు లోపు ఇంటి నిర్మాణం జరిగితే 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా రూ.5 లక్షల సహాయం అందుతుందని అన్నారు. బేస్మెంట్ దశలో లక్ష రూపాయల, గోడల దశలో లక్షా 25 వేల, స్లాబ్ దశలో లక్షా 75 వేలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. దఇంటి జాగా లేని నిరు పేదలకు కూడా రెండవ దశలో ఇండ్లు తప్పకుండా ఇస్తామని, ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. గతంలో పేదలకు అసైన్మెంట్ భూముల పంపిణీ చేసింది తమ హయాంలో మాత్రమేనని, గత 10 సంవత్సరాల కాలంలో అసైన్మెంట్ కమిటీలు లేవని, నేడు మరోసారి భూ భారతి లో ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేసి నిరుపేదలకు ఇంటి స్థలాలు అందిస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, చందుర్తి మండలంలో రెండో విడత కింద 503 లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు నెల రోజుల లోపు ప్రారంభించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని , నిర్మాణానికి అవసరమైన ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి,

# వేములవాడలో బ్లాక్ కాంగ్రెస్ సమావేశం

**- రాజన్న ఆలయ అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రసంగం**



**వేములవాడ, (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ స్థాయి బ్లాక్ సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, పిసిసి పరిశీలకులు ఫక్రుద్దీన్, కృష్ణా రెడ్డి హాజరయ్యారు. కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, "కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది," అని చెప్పారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

**- సంక్షేమ పథకాలపై వివరాలు**

200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,రైతులకు ఏకకాలంలో రుణమాఫీ, పేదలకు సన్నం బియ్యం పంపిణీ,ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల మంజూరు,రుద్రంగికి అదనంగా 1750 ఇండ్ల మంజూరు.

**- రాజన్న ఆలయ విస్తరణపై మంత్రి పొన్నం వ్యాఖ్యలు**

రాజన్న ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. "స్వామివారికి జరిగే అన్ని నిత్యపూజలు యధావిధిగా కొనసాగుతాయి. దేవాలయం మూసివేత అనేది ఎప్పుడూ ఉండదు," అని తెలిపారు. మండప విస్తరణ, స్లాబ్ నిర్మాణం వంటి పనులు భక్తులకు ఇబ్బంది లేకుండా చేయనున్నట్లు తెలిపారు. భీమేశ్వరాలయంలో భక్తులకు దర్శనాలు కొనసాగుతున్నాయని, శృంగేరి పీఠాధిపతుల సూచనల మేరకు ఇది అమలవుతోందన్నారు. పురాతన పౌరాణిక ప్రాధాన్యత కలిగిన ఈ ఆలయాన్ని 76 కోట్ల రూపాయలతో విస్తరించేందుకు సీఎం నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.

**- బడ్జెట్ లో భారీ కేటాయింపులు**

2024 - 25 బడ్జెట్‌లో రూ.50 కోట్లు,2025 -26 బడ్జెట్‌లో రూ.100 కోట్లు మొత్తంగా రూ.150 కోట్లు ఆలయ, వేములవాడ పట్టణాభివృద్ధికి కేటాయించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. ఇప్పటికే రూ.47 కోట్లు కలెక్టర్ ఖాతాలో జమ చేసినట్టు వెల్లడించారు. "ప్రతి భక్తుడికి మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఇది మహోత్తర ప్రణాళిక. ప్రతి ఒక్కరూ ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నాం," అని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ ఆసుపత్రిపై విశ్వాసాన్ని చాటిన జడ్జి జ్యోతిర్మయి

**- హర్షం వ్యక్తం చేస్తూ తన"ఎక్స్"ఖాతాలో జడ్జిని అభినందించిన మంత్రి : దామోదర రాజనర్సింహ**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) ప్రజలలో ప్రభుత్వ ఆసుపత్రులపై విశ్వాసం పెరుగుతున్న సూచనగా, వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి మరోసారి సర్కార్ దవాఖాననే ఆశ్రయించారు. వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో ఆమె సాధారణ ప్రసవం ద్వారా మగ శిశువుకు జన్మనిచ్చారు. గతంలో కూడా 2023లో ఇదే ఆసుపత్రిలో ఆమె తన మొదటి సంతానాన్ని ఆడ బిడ్డగా పొందారు. ఈ విషయంపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పందించారు. ఎక్స్ వేదికగా జడ్జి జ్యోతిర్మయిని ప్రత్యేకంగా అభినందిస్తూ, "ఇది ప్రభుత్వ వైద్య వ్యవస్థపై పెరుగుతున్న ప్రజల నమ్మకానికి ప్రతీక" అని పేర్కొన్నారు.

**- మంత్రి వ్యాఖ్యానిస్తూ**

"ప్రభుత్వ ఆసుపత్రులను సమగ్రంగా అభివృద్ధి చేశాం. నిపుణులైన వైద్యులు, ఆధునిక సౌకర్యాలతో రాష్ట్రంలోని ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందిస్తున్నాం" అని తెలిపారు. ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## తాళం పగలగొట్టి చోరీకి పాల్పడ్డ దొంగలు



ధర్పల్లి (ప్రశ్న న్యూస్)నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ హొన్నాజిపేట్ గ్రామంలో వేసవి తాపానికి తట్టుకోలేక 10 గంటల సమయంలో తుంటకోల్ల గంగారాం స్లాబ్ పై నిదురించి తెల్లవారుజాము సుమారు మూడు గంటలకు నిద్ర లేచి చూసేసరికి ఇంటి తలుపులు బార్లా తెరిచి ఉన్నాయి స్లాబ్ మీద పడుకున్నాది గమనించిన వారు ఇంటి కి వేసిన తాళం పగలగొట్టి ఇంట్లో గల బీరువా తలుపులు తెరిచి ఉన్నాయి అందులో ఉన్న ఎడుతులల బంగారు ఆభరణాలు, 12 తులాల వెండి ఆభరణాలు నగదు మూడు లక్షల రూపాయలు దొంగలిచ్చినట్టు ఎస్సై రామకృష్ణకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ధర్పల్లి ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

## ఏకపక్ష నిర్ణయాలు మంచిది కాదు

**- ధర్పల్లి మండల బిజెపి మాజీ అధ్యక్షుడు లోలం గంగారెడ్డి**

**- కట్టర్ బీజేపీ ఐటీ సెల్ అధ్యక్షుడి ని సస్పెండ్ చేయడం పొరపాటు**



ధర్పల్లి( ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్ర లో బిజెపి మాజీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ ధర్పల్లి మండల నుండి చెలిమెల నవీన్ ఐటీ సెల్ అధ్యక్షులను పార్టీ నుండి సస్పెండ్ చేశారు. తప్పును నిరూపించకుండా చర్చించకుండా సస్పెండ్ చేయడము చాలా పొరపాటు ఇది బిజెపి పార్టీ నష్టపోతది ఇప్పటికైనా తప్పేంటో నిరూపించి సస్పెండ్ చెయ్యాలి చర్చించకుండా తప్పు నిరూపించకుండా సస్పెండ్ చేయడం అన్నది చాలా తప్పు నిజంగా తప్పుచేసిన వాళ్లను పార్టీలో ఉంచుకున్నారూ గతంలో ఎమ్మెల్యే ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కుమ్మక్కై భారతీయ జనతా పార్టీకి నష్టం చేశారు వారిని వదిలిపెట్టి ప్రశ్నించే వ్యక్తిని ధర్పల్లి సమస్యలపై పోరాడే వ్యక్తిని సస్పెండ్ చేయడం అనేది బిజెపి కి చాలా నష్టం మన బిజెపి కార్యకర్తకు నష్టం జరగడం వలన బిజెపి కార్యకర్త యొక్క ప్లాటు ఒక వ్యక్తి అమ్ముకోవడం వలన దానిపైన పోరాడినందుకు వేరే పార్టీలకు పోయినట్టుగా చిత్రీకరించి సస్పెండ్ చేయడం వేరే పార్టీలకు వెళ్లిండా లేదా ఈ ధర్పల్లి గ్రామస్తులకు తెలుసు చెలిమెల నవీన్ సమస్యలపై పోరాడితే చూసి.ఇతర పార్టీ వాళ్లు కూడా మద్దతుగా రావడం జరిగింది. ఏ పార్టీలకు పోయిండు ఎక్కడ ఆ పార్టీ పేరు వినబడిందో అది రుజువు చేయాలి చేసి వారిని బహిష్కరించాలి ఈ మేరకు చెలిమెల నవీన్ ఐటీ సెల్ అధ్యక్షులు మాట్లాడుతూ ధర్పల్లి సమస్యల మీద స్పందించి మాట్లాడిన దానికి నన్ను సస్పెండ్ చేయడం జరిగింది. దీన్ని ఖండిస్తున్నాను ఏమి తప్పు చేశాను రుజువు చేయాలి పార్టీకి విరుద్ధంగా ఎక్కడ మాట్లాడిన్నో చెప్పాల్సిన బాధ్యత మీకు దమ్ము ధైర్యం ధర్పల్లి గ్రామంలో ఎన్టీఆర్ కాలనీలో 20 ప్లాట్లు కబ్జాక్ గురైనవి న్యూ బస్టాండ్ భూములు కబ్జా చేశారు. దానిపైన ధర్పల్లి గాంధీ చౌక్ దగ్గర ధర్నా చేసే దమ్ము ఉందా లేదా గతంలో నిన్ను ఒక నాయకుడు గాజులు వేసుకొని కూర్చోమన్నాడు ఇప్పుడు అరవింద్ అన్న కి, దినేష్ అన్న కి మధ్యలో ఒక వీడియో ట్రల్ చేస్తూ చిచ్చు పెట్టాలని చూస్తున్నారు. గతంలో రవికాంత్ అనే వ్యక్తి అరవింద్ అన్న ని విమర్శించాడు మీకు తెలుసు కానీ అతని పెళ్లికి దినేష్ అన్న వచ్చేదాకా చూశారు మీకు తెలవదా దీనికి మీరే బాధ్యత వహించాలి అని ఖండించిన చెలిమెల నవీన్ బిజెపి సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో బాడిద రెడ్డి, మేతరి నారాయణ ఎస్సీ సెల్ అధ్యక్షులు, శ్రీకాంత్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్ ను సన్మానించిన జూలూరుపాడు ప్రెస్ క్లబ్ సభ్యులు



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) జూలూరుపాడు మండల తహసిల్దారుగా బాధ్యతలను స్వీకరించిన తూమాటి శ్రీనివాస్ ను జూలూరుపాడు మండల ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వీరు నాయక్, ఉపాధ్యక్షులు గోపి నాయుడు, కార్యదర్శి రమేష్, సురేందర్, బూరం రమేష్, అఖిల్, రాము, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి

**- సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి : కడారి రాములు**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి పై సీపీఐ పార్టీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం దేవస్థానం అభివృద్ధికి రూ.100 కోట్లు ఇవ్వాలని హామీ ఇచ్చినప్పటికీ, ఆ హామీలు నెరవేరలేదని, దేవస్థాన అభివృద్ధిలో ఎలాంటి పురోగతి లేదని సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి కడారి రాములు విమర్శించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ, భక్తులు క్యూ లైన్లలో ఇబ్బందులు పడుతున్నారని, శుద్ధమైన మంచినీటి పంపిణీకి సిబ్బంది నియామకం చేయాలని, కోడె టికెట్ల కౌంటర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, గుడి చెరువులో పార్కింగ్ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలని కోరారు. లక్షలాది భక్తులు వచ్చే దేవస్థానంలో నిత్యాన్నదానం లేకపోవడం చాలా దురదృష్టకరమని పేర్కొన్నారు. భద్రాచలం తరహాలో ప్రతి రోజూ అన్నదానం అందించాల్సిన అవసరం ఉందన్నారు. "దేవస్థానానికి దండిగా ఆదాయం ఉన్నప్పటికీ అన్నదానం కొద్ది మందికే పరిమితం కావడం చాలా బాధాకరం" అని విమర్శించారు. శివరాత్రి,సోమవారం,తదితర వేడుకల రోజుల్లో వసతి గృహాల కొరత వల్ల భక్తులు ప్రైవేట్ లాడ్జీలలో వేలాది ఖర్చు చేయాల్సి వస్తోందని వాపోయారు. శివపురం, శంకరపురం వసతి గృహాలను మరమ్మతు చేసి, కొత్త వసతి గృహాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసి, రోడ్ల వెడల్పు చేయాలని కోరారు. దేవస్థాన ఉద్యోగులను కాంట్రాక్ట్ ఆధారంగా కాకుండా శాశ్వత ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, భక్తుల రద్దీకి తగిన కొత్త సిబ్బందిని నియమించాలని కోరారు."గత ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తే, కొంత మంది నాయకులు అధికారులను అడ్డుకుంటున్నారు" అంటూ ఆయన మండిపడ్డారు. ప్రధాని వేములవాడకు వచ్చినా అభివృద్ధికి నిధులు కేటాయించనట్టు గుర్తు చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ హిందూత్వం గురించి మాటలు మాత్రమే మాట్లాడారని, కానీ వేములవాడ అభివృద్ధికి ఏ ప్రయత్నాలు చేయలేదని వ్యాఖ్యానించారు. ఇది అత్యంత దురదృష్టకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎల్ల దేవరాజు, కుమ్మరి లక్ష్మణ్, ధూమ లక్ష్మణ్, పందుగ అంజయ్య, పెంట మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో వీధిలైట్లు మెరుగుపర్చాలని సిపిఎం డిమాండ్

**- బోయినిపల్లి సెస్ ఏ.ఈ.కి వినతిపత్రం అందజేత**



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలో వీధిలైట్ల సమస్యపై సిపిఎం పార్టీ ఆందోళన వ్యక్తం చేసింది. మండల కేంద్రంలో వీధిలైట్ల వ్యవస్థ పూర్తిగా అధ్వాన స్థితిలో ఉందని, సాయంత్రం వేళ మండల కేంద్రం చీకట్లో మునిగిపోతుందని మండల సిపిఎం కన్వీనర్ గురజాల శ్రీధర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం మండల సెస్ ఏ ఈ ప్రశాంత్ కి వినతిపత్రాన్ని అందజేశారు. వీధిలైట్ల వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు, సెంట్రింగ్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసి, అవసరమైన ప్రాంతాల్లో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం పదేళ్ల పాటు పాలించినప్పటికీ వీధిలైట్ల సమస్యను పరిష్కరించలేకపోయిందని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి 15 నెలలు కావస్తున్నా ఇదే నిర్లక్ష్య ధోరణి కొనసాగుతోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బొజ్జ శీను, గుంటి జలంధర్, బొజ్జ తిరుపతి, మునీందర్, బొజ్జ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్లో ఘనంగా ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం



ఉప్పల్(ప్రశ్న న్యూస్) ఉప్పల్ నియోజకవర్గం. ఉప్పల్ బోనం నరేష్ స్వామి ఆధ్వర్యంలో ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా నరేష్ స్వామి మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం జరిపిస్తున్నాము లోక కళ్యాణం దేశం కోసం రాష్ట్రాల కోసం అందరూ సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని శ్రీ కళ్యాణ మహోత్సవం జరిపిస్తున్నాము భక్తులు సుమారు 500 మంది పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు అదేవిధంగా సీతాఫల్మండి కార్పొరేటర్ శ్యామల హేమా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో ఒగ్గ మధు . చంద్రయ్య. నాగరాజు నాగరాజు బృందావన్ పాల్గొన్నారు

# ప్రజల అభీష్టం మేరకు ముంబై కు లహరి ఏసి స్లీపర్ బస్సు సర్వీసు

**- రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి : పొన్నం ప్రభాకర్**

**- వేములవాడ - ముంబాయి ఏసీ స్లీపర్ బస్సు సర్వీసులు ప్రారంభం**





వేములవాడ, (ప్రశ్న న్యూస్) ప్రజల అభీష్టం మేరకు ముంబై కు లహరి స్లీపర్ బస్సు సర్వీసు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంగళవారం వేములవాడ చెరువు కట్ట గుడి ప్రాంగణం వద్ద వేములవాడ నుంచి ముంబై వరకు వెళ్లే రెండు ఏసీ బస్సులను రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లతో కలిసి పూజ చేసి, జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రజల అభీష్టం మేరకు మే 20 నుంచి వేములవాడ నుండి ముంబై వెళ్ళేందుకు ఏసీ స్లిపర్ బస్సు లహరి సర్వీసులను ప్రారంభిస్తున్నామని అన్నారు. 2 లహరి సర్వీస్ ఏసీ బస్సులను ముంబై సర్వీస్ నిమిత్తం కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు. ప్రతి రోజు మధ్యాహ్నం 12.30 గంటలకు వేములవాడ నుండి బయలు దేరి తెల్లారి ఉదయం 4.45 గంటలకు ముంబై కు చేరుకుంటుందని, అదే రోజు మధ్యాహ్నం ఒంటి గంటకు ముంబై నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 5 గంటలకు వేములవాడ చేరుకుంటుందని తెలిపారు. ప్రతిరోజు ముంబై నగరానికి అప్ అండ్ డౌన్ సర్వీస్ నడుస్తుందని అన్నారు. లహరి బస్సు సర్వీస్ లో 22 సీట్స్, 20 స్లిపర్ బెర్త్ లు ఉన్నాయని, ప్రతి సీటుకు చార్జింగ్ పాయింట్, ఏసి అడ్జెస్ట్ మెంట్ సౌకర్యం ఉందని, వైఫై సౌకర్యం బస్సులో కల్పించామని, సిసి కేమేరాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. వేములవాడ నుంచి ముంబైకు పెద్దలకు స్లీపర్ బెర్త్ కు 2 వేల రూపాయలు, సీటు 1500 రూపాయలకు, పిల్లలకు బెర్త్ రూ.600, సీట్ రూ.1230 టికెట్ ఉంటుందని , పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ సర్వీసు ను వినియోగించుకోవాలని మంత్రి కోరారు. ముంబై లో ఉన్న తెలంగాణ బిడ్డల ప్రయాణానికి ఇబ్బంది కలగవద్దని అక్కడి ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు బస్సు ప్రారంభం చేసుకున్నామని,ఈ బస్సు నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంసించారని, రాబోయే కాలంలో జిల్లా కేంద్రం నుండి హైదరాబాద్ కి ప్రతి పుణ్యక్షేత్రం నుండి బస్సులు నడిపే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని మంత్రి పేర్కొన్నారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వం లో మహిళలకు మహా లక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణం తో పాటు ఈ పథకం విజయవంతం కావడానికి కష్టపడుతున్న ఆర్టీసీ డ్రైవర్ లు ,కండక్టర్ కు ,సిబ్బంది సంక్షేమానికి కట్టుబడుతూనే సంస్థ అభివృద్ధి దిశగా పని చేస్తున్నామని,ఆర్టీసీ లో కొత్త నియామకాలు ,కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. అంతకుముందు మంత్రి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో రాజన్న స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బస్సు ప్రారంభించిన అనంతరం ఆలయ ప్రాంగణం నుండి వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ వరకు అదే బస్సులో ప్రయాణించి ముంబై వెళ్ళే ప్రయాణికులకు, పట్టణ ప్రజలకు స్థానిక ప్రజలకు ముంబై లో ఉన్న తెలుగు వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి మహేష్ బి.గితే, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ప్రజా ప్రతినిధులు , ఆర్టీసీ రీజనల్ మేనేజర్లు, డిపో మేనేజర్లు, ప్రజలు, ప్రయాణికులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల జాతరకు రంగం సిద్ధం...! జల విహార్ లో రజతోత్సవ వేడుకలు..!!

- తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర కీలకం
- మంత్రి : పొన్నం.... ప్రభుత్వ విప్ : ఆది
- మంత్రి పొన్నం, విప్ ఆదితో కలిసి రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరణ
- టీజేఎఫ్ రజతోత్సవ వేడుకలు జర్నలిస్టుల ఐక్యతకు నిదర్శనం కావాలి
- టీయూడబ్ల్యూజే జిల్లాధ్యక్షులు : లాయక్ పాషా
- జర్నలిస్టులను ఆహ్వానించిన టీయూడబ్ల్యూజే నేతలు



వేములవాడ, (ప్రశ్న న్యూస్) తెలంగాణ జర్నలిస్టుల ఫోరం (టీజెఎఫ్) రజతోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రజతోత్సవాల పోస్టర్ను రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, టీజెఎఫ్ ఏర్పడిన 2001 మేలో తెలంగాణ ఉద్యమమే శ్వాసగా ఏర్పడిన సంఘం ఇప్పుడు 25 వసంతాలను పూర్తి చేసుకుని, రజతోత్సవం జరుపుకుంటోందని గుర్తుచేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర అపూర్వమన్నారు. ఈ నెల 31న హైదరాబాద్ జలవిహార్లో 'జర్నలిస్టుల జాతర'గా రజతోత్సవ సభను ఘనంగా నిర్వహించనున్నారని ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీల ప్రముఖులు హాజరుకానున్నారని తెలిపారు.

అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లా టీయూడబ్ల్యూజె అధ్యక్షులు లాయక్ పాషా మాట్లాడుతూ, ఈ జాతరను జయప్రదం చేసేందుకు జిల్లా నుండి జర్నలిస్టులు భారీగా తరలిరావాలని కోరారు. జిల్లా కేంద్రాలు, మండలాల నుండి జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరై, టీజెఎఫ్ కి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. రజతోత్సవ సభను టీయూడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ నేతృత్వంలో నిర్వహించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెంజు జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామల గట్టు, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, యూనియన్ సీనియర్ ప్రతినిధులు గరదాస్ ప్రసాద్, పరకాల ప్రవీణ్, చల్ల ప్రసాద్ రెడ్డి, తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వెంగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి ఉత్సవాల ప్రారంభానికి శోభాయాత్ర శ్రీకారం

**- దక్షిణ కాశీ వీధుల్లో "జై శ్రీరాం" నినాదాల మేళం**





వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో మంగళవారం "పెద్ద హనుమాన్ జయంతి" ని పురస్కరించుకొని హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. నగరేశ్వర ఆలయం నుంచి ప్రారంభమైన ఈ యాత్రలో శివభక్తులు, హనుమాన్ మాలధారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "జై శ్రీరామ్" నినాదాలతో దక్షిణ కాశీ వీధులు మార్మోగాయి. మంగళవాద్యాలు, అభిషేకాలతో స్వాములకు ఘన స్వాగతం పలికారు. శోభాయాత్రను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ మాధవి- రాజు, బీజేపీ నాయకులు ప్రతాప రామకృష్ణ, ఇతర ప్రముఖులు ప్రారంభించారు. భక్తి శ్రద్ధలతో మాల ధరించి దీక్ష చేస్తున్న హనుమాన్ స్వాముల భక్తిని ఆది శ్రీనివాస్ కొనియాడారు. వేములవాడ పురవీధులన్నీ కాషాయ వర్ణంలో మునిగిపోయాయి. అనంతరం బ్రహ్మంగారి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, దాత ఆది కార్తీక్‌కి హనుమాన్ సేవా సమితి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. ఈ నెల 22న జరిగే హనుమాన్ జయంతిని పురస్కరించుకొని సుదూర ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున వేములవాడకు చేరుకుంటున్నారు.

## ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులుకు నివాళులర్పించిన జిల్లా ఎస్పీ దామోదర్



ఒంగోలు (ప్రశ్న న్యూస్) స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్ర కేసరి గా పేరుగాంచిన స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ పోలీస్ అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రకాశం పంతులు 1872 ఆగష్టు 23 న ప్రకాశం జిల్లా, నాగులుప్పలపాడు మండలం, వినోదరాయుని పాలెం గ్రామంలో సుబ్బమ్మ, గోపాల కృష్ణయ్య దంపతులకు జన్మించారన్నారు. చిన్నతనంలో కష్టపడి విద్యాభ్యాసం చేసి లండన్ లో బారిష్టర్ పాసై ప్రముఖ న్యాయవాదిగా సేవలందించారని, గొప్ప దేశభక్తుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, మేధావి, ధీరుడు, కార్యదక్షుడని, మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో బ్రిటిష్ పోలీసుల తుపాకీ తూటాలకు ఎదురుగా గుండె చూపిన ఆయన సాహసం ఎన్నటికీ మరువలేనిదని, ప్రత్యేకంగా రాష్ట్ర సాధనలో ముఖ్య పాత్ర పోషించాడని, 1953 అక్టోబర్ 1న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రిగా ప్రజాసేవకుడయ్యారని, ప్రజల కోసం ఆయన చేసిన త్యాగాలు, సేవలు ఎప్పటికీ ఆదర్శప్రాయమన్నారు. తెలుగు జాతికి చేసిన సేవలను గుర్తుగా 1972 డిసెంబర్ 5న ఒంగోలు జిల్లా పేరును ప్రకాశం జిల్లాగా మార్చారని, ప్రకాశం పంతులు తెలుగువారి తెగువకు, నిబద్ధత, ధైర్యం, సమైక్యతకు నిలువెత్తు నిదర్శనమని, అలాంటి మహనీయుని జీవితాన్ని, ధైర్యసాహసాలు, పోరాట పటిమను నేటి, భావితరాలు ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, సిసిఎస్ ఇన్స్పెక్టర్ జగదీష్, ఆర్ఐ రమణ రెడ్డి, ఏఆర్ ఎస్సైలు ప్రసాద్, పాపి రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖ నగర డిప్యూటీ మేయరుగా దల్లి గోవిందరాజు



విశాఖపట్నం(ప్రశ్న న్యూస్) మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ గా కార్పోరేటర్ దల్లి గోవిందరాజు ఎన్నికయ్యారని విశాఖ జాయింట్ కలెక్టర్, అదనపు మెజిస్ట్రేట్, ఎన్నికల ప్రొసీడింగ్ అధికారి మయూర్ అశోక్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఎన్నిక మంగళవారం ఉదయం 11 గంటలకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి డిప్యూటీ మేయర్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మాట్లాడుతూ మే 19వ తేదీ డిప్యూటీ మేయర్ ఎన్నికకు ఎన్నికల నోటిఫికేషన్ ప్రకారం జివిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో సభ్యులు సమావేశం అయినప్పటికీ క్వారమ్ లేకపోవడం వలన డిప్యూటీ మేయర్ ఎన్నిక మే 20వ తేదీ ఉదయం 11 గంటలకు నిర్వహించేందుకు వాయిదా వేసామని తెలిపారు. 20వ తేదీన జరిగిన కౌన్సిల్ సమావేశ మందిరం లో ప్రత్యేక సమావేశం నిర్వహించి డిప్యూటీ మేయర్ ను ఎన్నుకోవడం జరిగిందన్నారు. జీవీఎంసీ డిప్యూటీ మేయర్ గా దల్లి గోవిందరాజు ఎన్నికయ్యారని తెలిపారు. అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లు, అధికారులు, సిబ్బంది నూతన డిప్యూటీ మేయర్ కు పుష్ప గుచ్చాలు అందించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయండి.

### కమిషనర్ మౌర్య



తిరుపతి (ప్రశ్న న్యూస్) నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని జీవకోన, రాజీవ్ గాంధీ కాలని తదితర ప్రాంతాల్లో అభివృద్ధి పనులతో పాటు పారిశుధ్య పనులను ఇంజినీరింగ్, హెల్త్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జీవకోన వంటి ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన అన్ని అభివృద్ధి పనులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు.

అలాగే అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఇంటింటి చెత్త సేకరణ పక్కగా చేయాలని, ఎక్కడా చెత్తకుప్పలు లేకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు. డ్రెయినేజీ కాలువలు శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. చెత్త తొలగించడం, కాలువలు శుభ్రం చేయడం వంటివి ప్రణాళికాబద్దంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, తుడా ఈఈ రవీంద్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారి రవి, తదితరులు ఉన్నారు.

# జాతీయ స్థాయిలో సత్తా చాటాలి

### జాతీయ పోటీలకు ఎంపికైన గీతా హర్షిణి ని అభినందించిన నాగా సీతారాములు



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) చండీఘర్ లో ఈ నెల 25 నుండి 3 రోజుల పాటు జరిగే జాతీయస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు జిల్లాకు చెందిన ఆర్ గీత హర్షిణి ఎంపికయ్యారు. ఇటీవల హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో 65 కేజీల బాలికల ఫ్రీ స్టైల్ విభాగంలో జాతీయస్థాయి క్రీడాకారులతో తలపడి అత్యంత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని గెలుపొంది జాతీయ పోటీలకు అర్హత సాధించిన గీతాహర్షిణి గతంలో కూడా పలు రాష్ట్ర, జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలలో అనేక పతకాలు బహుమతులు గెలుపొందారు. గీత హర్షిణి జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైన సందర్భంగా జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 3 ఇంక్లైన్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీపీసీసీ సభ్యులు, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ చీఫ్ పాట్రన్ నాగ సీతారాములు గీతాహర్షిణి ని అభినందించి సాలువ తో సత్కరించారు గీత హర్షిణి కి పోటీలలో పాల్గొనందుకు కావలసిన క్రీడా సామాగ్రి, ఆర్థిక సహాయాన్ని కూడా అందజేయడం జరిగింది. జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ సభ్యుడు త్రీ ఇంక్లైన్ కాంగ్రెస్ కార్యకర్త గాంధీ కూడా తన వంతు ఆర్థిక సహాయాన్ని గీత హర్షిణి కి అందించారు ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ గీత హర్షిణి రాష్ట్రస్థాయి పోటీలలో సత్తా చాటినట్టుగా చండీఘర్ లోజరగబోయే జాతీయ రెజ్లింగ్ పోటీలలో తన సత్తా చాటి బంగారు పతకాన్ని గెలుపొంది జిల్లా ఖ్యాతిని చాటడంతో పాటు అంతర్జాతీయ స్థాయికి కూడా ఎంపిక కావాలని ఆయన సూచించారు. రెజ్లింగ్ లో ప్రతిభ కనపరిచే క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ప్రతి ఒక్కరూ చదువుతోపాటు క్రీడలలో రాణించి ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా రిజర్వేషన్ ద్వారా మంచి భవిష్యత్తు ఏర్పాటు చేసుకోవాలని నాగా సీతారాములు సూచించారు. రెజ్లింగ్ సీనియర్ క్రీడాకారిని పి నిహారిక అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కోశాధికారి పి కాశీహుస్సేన్, జిల్లా ఇండియన్ స్టైల్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బరిగెల భూపేష్. జిల్లా కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇంద్రాల శ్రీధర్, జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జి. కృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ రవి పలువు సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ లక్ష్మీశ

### భారీ వర్షాలపై అధికారులను అప్రమత్తం చేశాం



విజయవాడ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశముందన్న వాతావరణ శాఖ, ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, మునిసిపల్, వ్యవసాయ తదితర శాఖల అధికారులను అప్రమత్తం చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్లో ప్రత్యేకంగా 9154 970 454 నంబరుతో కమాండ్ కంట్రోల్ కేంద్రం (సీసీసీ) ఏర్పాటు చేశామని. ప్రజలు తమకు ఎలాంటి ఇబ్బంది కలిగినా ఈ నంబరులో సంప్రదించి, సమాచారమివ్వాలని సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా, సరఫరాలో ఆటంకం లేకుండా పంచాయతీరాజ్, మునిసిపల్ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి, నిరంతరం పరిస్థితిని సమీక్షించాలన్నారు. ట్రాఫిక్కు అంతరాయం లేకుండా. రోడ్లపై నిలిచిన నీటిని ఎప్పటికప్పుడు బయటకు పంపేందుకు అవసరమైన సిబ్బంది, ఇంజిన్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఒకవేళ ఎక్కడైనా చెట్లు కూలితే వెంటనే తొలగించేలా ఆదేశాలిచ్చామన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని. చెట్ల కింద నిలుచోవడం వంటివి చేయొద్దని, వాహనాలను భద్రమైన ప్రదేశాల్లో పార్కింగ్ చేసుకోవాలని, వర్షాలు పడే సమయంలో అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - పిడుగుల సమయంలో సురక్షిత ప్రాంతాలకుద చేరుకోవాలి. జిల్లా కలెక్టర్



పార్వతీపురం ( ప్రశ్న న్యూస్) జిల్లాలో రానున్న రెండు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికల జారీ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలోని పలుచోట్ల ఉరుములు, మెరుపులు, పిడుగులు పడే అవకాశం ఉందన్నారు. ఆ సమయంలో ప్రజలు ఆరుబయట తిరగరాదని,పిడుగులు పడే సమయంలో దగ్గరలో గల సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని తెలిపారు. వాతావరణంలో మార్పులపై రాష్ట్ర విపత్తుల సంస్థ ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఫోన్ ద్వారా కూడా అందిస్తుందని, వాటి ఆధారంగా ప్రజలు అప్రమత్తమై సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని కోరారు. "మీ ప్రాంతంలో పిడుగులు పడే అవకాశం ఉంది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడేప్పుడు చెట్లు, టవర్స్, పోల్స్, పొలాలు, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదు. సురక్షితమైన భవనాల్లో ఆశ్రయం పొందండి" అని ఏపీ విపత్తుల సంస్థ ఫోన్ లలో అప్రమత్తం చేస్తుందని వాటిని ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలతో ప్రజా పాలన సాగుతోంది: ఎమ్మెల్యే భాను ప్రకాష్



నగరి (ప్రశ్న న్యూస్) కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సంకేమ పథకాలతో ప్రజాపాలన సాగిస్తోందని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు నగరి నియోజకవర్గ కేంద్రంలో నాయకులు కార్యకర్తలు మినీ మహానాడు నిర్వహించారు ఈ సందర్భంగా గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సంక్షేమ పథకాలతో ప్రజాపాలన సాగిస్తోందని గుర్తు చేశారు నగిరి నియోజకవర్గం లో టిడిపి నాయకులు కార్యకర్తలే బలమని తెలిపారు నగిరి లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా అత్యంత భారీ మెజారిటీతో గెలిపించిన ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని ఈ సందర్భంగా అన్నారు.నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు నాయకులకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని తెలిపారుగత ప్రభుత్వంలో రాష్ట్రంలో దొమ్మీలు, దోపిడీలకు నిలయంగా మార్చారని అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ హయాంలో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని పెట్టుబడులు పెట్టడానికి పోటీపడుతున్నారని అన్నారు.గత ప్రభుత్వంలో ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు ఇచ్చిన దాఖలాలు లేవని, అలాగే వారికి కావాల్సిన వారికి మాత్రమే పెన్షన్లు అందజేశారని అయితే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడమే ప్రతి ఉద్యోగికి ఒకటవ తేదీనే జీతాలు అందించడం జరుగుతోందని అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందుతున్నాయని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో నగరి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెంట్రల్ నియోజకవర్గంలో మినీ మహానాడు

### - ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎంపి కేశినేని, ఎమ్మెల్యే బొండా, పార్టీ శ్రేణులు



విజయవాడ(ప్రశ్న న్యూస్) సెంట్రల్ నియోజకవర్గంలో ఎప్పటి నుంచో పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న సమస్యలను పరిష్కరించేందుకు మహానాడు పూర్తి అయిన తర్వాత ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తో కలిసి సీఎం చంద్రబాబునాయుడు కలవనున్నట్లు ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. సెంట్రల్ నియోజకవర్గంలో నియోజకవర్గ స్థాయి టిడిపి మినీ మహానాడు కార్యక్రమం మంగళవారం సింగ్ నగర్ లోని షాదీఖానాలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపి కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సెంట్రల్ నియోజకవర్గం లో డివిజన్ ఇన్చార్జ్లు, అనుబంధ సంఘ నాయకుల పేర్లు ప్రకటించారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఎంపి కేశినేని శివనాథ్ ఆ తీర్మానాలకు ఆమోదం తెలపటంతో పాటు,సెంట్రల్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన డివిజన్ అధ్యక్షులు, ఇన్చార్జ్లు, ప్రధానకార్యదర్శులు,అనుబంధ సంఘాల నాయకులకి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు ఎమ్మెల్యే బొండా ఉమా నేతృత్వంలో ఎలాంటి అభివృద్ధి జరిగిందో అంతకు మించిన అభివృద్ధి జరగబోతుందన్నారు. సింగ్ నగర్ ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు మరో ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టేందుకు ఎమ్మెల్యే బొండా తో కలిసి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## మైలవరంలో మిన్నంటిన మినీ మహానాడు వేడుకలు

### తెలుగుదేశం పార్టీకి పునాది, బలం, శక్తి కార్యకర్తలే



మైలవరం (ప్రశ్న న్యూస్) తెలుగుదేశం పార్టీకి పునాది, బలం, శక్తి కార్యకర్తలేరని, దార్శనికులు సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీ సమగ్రాభివృద్ధి, పేదల అభ్యున్నతితో పాటు కార్యకర్తల సంక్షేమానికి కూడా టీడీపీ పెద్దపీట వేస్తుందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.మైలవరం నియోజకవర్గంలో మినీ మహానాడు వేడుకలు మంగళవారం మిన్నంటాయి. మైలవరం పట్టణం పసుపుమయమైంది. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే టీడీపీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జి శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాదు ప్రారంభించారు.

మైలవరం ప్రధాన సెంటర్లో ముందుగా అన్న ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ని స్థానిక నాయకులు, కార్యకర్తలు గజమాలతో ఘనంగా స్వాగతించారు. అన్న ఎన్టీఆర్ ప్రతిమకు పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి మినీ మహానాడు కార్యక్రమం ప్రారంభించారు. తొలుత మృతి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పెహల్ గామ్ ఉగ్రదాడి ఘటనలో మృతిచెందిన వారికి, యుద్ధంలో అమరులైన సైనిక వీరుల సేవలు స్మృతిస్తూ, మౌనం పాటించి, శ్రద్ధాంజలి ఘటించారు.

# అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు

**- ఎన్టీఆర్ ఫ్యాన్స్ సేవా కార్యక్రమాలు**

**- ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు**




సిరిసిల్ల,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని జిల్లా ఎన్టీఆర్ ఫాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి, ఆలయ పరిసర ప్రాంతంలో భక్తులకు, స్థానిక ప్రజలకు అన్నదాన సేవాకార్యక్రమం నిర్వహించారు.ఈ సేవా కార్యక్రమంలో భాగంగా ఏరియా హాస్పిటల్లో ఉన్న పేషేంట్లకు బ్రెడ్‌లు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా, స్వాములుగా పాదయాత్ర చేస్తున్న హనుమాన్ భక్తులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు నేరెళ్ల కర్ణాకర్ గౌడ్, నేరెళ్ల కిరణ్, నేరెళ్ల రాజు, అనేందర్, సాయి సమన్వయంతో నిర్వహించారు.

## తెలంగాణలో కొత్త సైనిక్ పాఠశాలల కోసం మంత్రి పొన్నం ప్రభాకర్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని కలిసిన ప్రతినిధి బృందం



దమ్మాయిగూడ (ప్రశ్నన్యూస్) క్రాంతి కీన్ ఫౌండేషన్ ప్రతినిధులు పి.ఎస్.ఆర్. క్రాంతి, సంతోష్, జేకబ్, లావణ్య, కల్యాణి, సైనిక్ స్కూ ల్ ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి, తెలంగాణరాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఆయననివాసంలోమర్యాదపూర్వకంగా కలిశారు. ఇది తెలంగాణ విద్యార్థులకు సైనిక్ స్కూ ల్ స్థానిక కోటా న్యాయం కొరకు మంత్రితో నిర్వహిం చినరెండవ సమావేశం, ప్రతినిధుల బృం దం తెలిపిన వివరాల ప్రకారం, సుమారు 20,000 మంది తెలంగాణ విద్యార్థులు అధికారిక నోటిఫికేషన్ ప్రకారం దరఖాస్తు చేసి, ఫీజు చెల్లించి 2025 సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష రాశారు. అయితే ఫలితాలు విడుదల కావడానికి కొద్ది రోజులముందు, వారిని ఎ.పి. పాటశాలల్లో "నాన్-లోకల్స్ గా గుర్తిస్తూ నోటీసులు రావడం వారిలో తీవ్రఅసంతృప్తి కలిగించింది. దీనిపై రాష్ట్ర మంత్రి, కేంద్రమంత్రికిషన్ రెడ్డి ని ఇట్టి విషయం పై తక్షణ సహాయంకోరారు. మంత్రి మట్లాడుతు ఇది రాష్ట్ర స్థాయి సమస్య అయితే, మేము ఖచ్చి తంగా చర్య తీసుకునేవాళ్లం అని, వెంటనే తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రి శ్రీకిషన్ రెడ్డి ని ఫోన్ ద్వారా సంప్రదించి ఈ సమస్య ను సమగ్రంగా వివరించారు.తల్లిదండ్రుల మరియు క్రాంతి కీన్ ఫౌండేషన్ విజ్ఞప్తి మేరకు, శ్రీపొన్నం ప్రభాకర్ వెంటనే అధికారిక లేఖను రూపొందించి కేంద్రమంత్రికి పంపించారు. మంగళవారము మధ్యాహ్నం , క్రాంతి కీన్ ప్రతినిధుల బృందం తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ ఛైర్మ న్ అకునూరి మురళి (ఐఏఎస్) కమిషన్ సభ్యు డు ప్రొఫెసర్ పి.ఎల్. విశ్వే శ్వ రరావును కలిసి అధికారిక పత్రాన్ని ఇవ్వడం జరిగింది.

## ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలి .

**కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**



ఒంగోలు (ప్రశ్న న్యూస్) ఆంధ్రకేసరి స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు గారి 68వ వర్ధంతిని పురస్కరించుకుని ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఆవరణ లోని విగ్రహానికి కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలు, సంతనూతలపాడు ఎమ్మెల్యే లు, దామచర్ల జనార్ధన్ రావు, బి.ఎన్. విజయకుమార్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, టంగుటూరి ప్రకాశం పంతులు మునిమనుమడు టంగుటూరి సంతోష్ కుమార్, జిల్లా అధికారులు,ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టంగుటూరి ప్రకాశం పంతులు మునిమనుమడు టంగుటూరి సంతోష్ ను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా విలేకరులతో మాట్లాడుతూ, దేశస్వాతంత్ర్య పోరాటంలోనూ, దేశాభివృద్ధిలో టంగుటూరి ప్రకాశం పంతులు పాత్ర ఎంతో కీలకమన్నారు. ఆయన ఆశయసాధనకు కృషి చేద్దామన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ, ధైర్యసాహసాలకు ప్రతీక టంగుటూరి ప్రకాశం పంతులు గారని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు.

రాజకీయాలలో వారు నెలకొల్పిన విలువలు మనకు ఆదర్శమన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయకుమార్ మాట్లాడుతూ, న్యాయవాద వృత్తిలో ఎంతో ఉన్నత స్దానంలో ఉన్నప్పటికీ త్యాగం చేసి దేశ స్వాతంత్ర్యంలో పోరాటం చేసిన మహొన్నత వ్యక్తి టంగుటూరి ప్రకాశం పంతులు అన్నారు.

ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ, టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం మనకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర రావు, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వర రావు, సెట్నల్ సీఈఓ శ్రీమన్నారాయణ, ప్రకాశం భవనంలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్లో "పాత రూల్స్ పాతర,నయా రూల్స్ కి జాతర"






కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో ఏం జరిగుతుందో అర్థం కాని పరిస్థితి నిన్నటి కమిటీ పర్యటనతో వెలుగు చూస్తున్నాయి.అసలు బోయిన్ పల్లి మార్కెట్లో కమీషన్ ఏజెంట్లు"1969 వ్యవసాయ చట్టప్రకారం వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నారా ? లేక ఏమైనా అవకతవకలు జరుగుతున్నాయని మార్కెట్ కమిటీ దృష్టికి సమాచారం వచ్చిందా.ఎందుకు బోయిన్ పల్లి ఏఎంసీ ఛైర్మన్, ఉన్నత శ్రేణి అధికారితో పాటు సిబ్బంది దూకుడు పెంచింది. నిన్న మంగళవారం ఉదయం 8:00 గంటల సమయంలో బోయిన్ పల్లి మార్కెట్లో కమిటీ తో పాటు గ్రేడ్ వన్ అధికారి ఎం వేంకన్న తో పాటు సిబ్బంది గంట పాటు పర్యటించారు. ఆశ్చర్యపోయే విషయాలతో పాటు పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. బోయిన్ పల్లి మార్కెట్ యార్డులో మొత్తం దుకాణాల సంఖ్య:175.అందలో అందుబాటులో ఉన్నావి మాత్రం "174"మాత్రమే! అయితే వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు కేటాయించిన దుకాణాలు "175"కాగా వాటి విస్తీర్ణం వారికి జారీ చేసిన లైసెన్స్ లో క్లుప్తంగ పొందుపరిచారు.ప్రతి కమీషన్ దారు షాపులో రైతన్న పంపిన సరుకును "అన్ లోడ్"చేసుకొని దుకాణం ముందు రెండు సంచిలతో (సరుకు సాంపుల్స్) ఖరీదు దారులతో వ్యాపార లావాదేవీలు నిర్వహించాలి.అసలు మోండా మార్కెట్ నుంచి విడిపోయిన తర్వాత బోయిన్ పల్లి మార్కెట్ వ్యాపారం మందకొడిగా సాగేది "2001 నుంచి ఒక ఏడేళ్ల ఇదే పరిస్థితి నెలకొంది.కాలక్రమేనా వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వెదజల్లుతూ తెలంగాణ మార్కెటింగ్ శాఖకు మార్కెట్ ఫీజు గణనీయంగా ఆదాయం పెరుగుతూ వచ్చింది.గొప్ప విషయం ఏమిటంటే బోయిన్ పల్లి మార్కెట్ కమీషన్ ఏజెంట్లు కూరగాయల వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేయడానికిదేశంలో ఉన్న ఇరవై ఎనిమిది రాష్ట్రాల్లో తొమ్మిది రాష్ట్రాలతో సత్సంబంధాలు పెట్టుకుని వివిధ రకాల కూరగాయలు దిగుమతి చేసుకుని వ్యాపారాన్ని మరింత లాభసాటిగా మార్చేశారు.దేశంలోనే "నెంబర్ వన్ గా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఏకైక మార్కెట్ గా గుర్తింపు పొందిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్". అదిగాక మరో ఆణిముత్యాన్ని తన గర్భంలో దాచుకుంది బోయిన్ పల్లి మార్కెట్.అది ఏమిటంటే "దేశంలోనే మొట్టమొదటిసారిగా బయోటెక్నాలజీ రూపొందించిన బయోగ్యాస్ ఉత్పత్తి కేంద్రం.ఈ విషయాన్ని గతంలో దేశ ప్రధాని మనీకి బాత్ లో బోయిన్ పల్లి మార్కెట్ లో ఏర్పాటు చేసిన బయో గ్యాస్ కేంద్రం గుర్తించి మాట్లాడిన విషయం అందరికి తెలిసిందే.ఇలా బోయిన్ పల్లి మార్కెట్ ఒకటి కాదు రెండు కాదు ఎన్నిన్నో అద్భుత ఫలితాలు సాధిస్తోంది.అదిగాక డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ వార్షిక ఆదాయం సుమారు"13"కోట్లు పై చిలుకు ఉంటుందని విశ్వసనీయ సమాచారం. ఇవన్ని బాగున్నాయి, మార్కెట్లో ఏం జరిగుతుందో అర్థం కాక కమిటీ ఛైర్మన్, అధికారులు నిన్న ఓ రౌండ్ వేశారు.కమీషన్ దార్లకి కేటాయించిన దుకాణాలు ముందు వ్యాపార లావాదేవీలు నిర్వహించాలి కానీ షాపులు మరిచి దుకాణం ముందు ఏకంగా భారీ వాహనాలు మలుపులను కబ్జా చేసి, అలాగే ప్రభుత్వానికి చెందిన స్థలంలో వాహనాలు నిలిపి వ్యాపారం చేయడం సరైన విధానం కాదన్నారు కమిటీ ఛైర్మన్ రాగిరి ఆనంద్ బాబు, ఉన్నత శ్రేణి అధికారి ఎం వేంకన్న.ఇక మీ ఆటలు సాగవు! వీలైనంత త్వరగా అందరూ ఓ తాటి మీదకు వచ్చి వాస్తవాలు తెలుసుకోని వ్యవహరిస్తే బాగుంటుందని, లేని పక్షంలో రేపటి నుంచి "షోకాజ్ నోటీసులు" జారీ చేయ్యక తప్పవన్నారు.కమిటి వైస్ ఛైర్మన్ దేవేందర్ కమీషన్ ఏజెంట్లు తో మాట్లాడుతూ"ఆలుగడ్డ బాగుంది కానీ భారీ వాహనంతో రోడ్డు కబ్జా చేసావు ఏంటి అని ప్రశ్నించారు.అవాక్కయిన సాటి వ్యక్తి లబో దిబో అంటూ సల్లగా జారుకున్నాడు. అసలు మార్కెట్లో ఏం జరుగుతుంది: బోయిన్ పల్లి ఏఎంసీలో మార్కెట్ కార్యాలయం ఉంటుంది.దాంట్లో ఉన్నత శ్రేణి అధికారి నుంచి అటెండర్ స్థాయి వరకు సిబ్బంది ఉంటారు.మార్కట్కి దిక్సూచి సుప్రీం అన్నీ గ్రేడ్ వన్ మాత్రమే!ఆయన పరివేక్షనలో మార్కెట్లో అవకతవకలకు తావులేకుండా వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తారు.అదిగాక మార్కెట్లో ఎన్ని లైన్లు ఉంటాయో అన్ని లైన్లకి, ఒక్కోక్క లైన్ కి ఒక్కోక్క సూపర్వైజర్ ని నియమిస్తారు. ఆ లైన్లో ఎలాంటి అవకతవకలకు కమీషన్ ఏజెంట్లు పాల్పడుతే వాటిని చూసి చూడకుండా గోప్యంగా ఉంచడానికి సాహసిస్తే వారిపై మార్కెట్ కమిటీ, సెక్రటరీ శాఖ పరమైన చర్యలు తీసుకుంటారు.ఇదే మార్కెటింగ్ శాఖ నిబంధనలు. అదిగాక వారంలో మూడు సార్లు గ్రేడ్ వన్ అధికారి నేతృత్వంలో గ్రేడ్ టూ, త్రీ తో పాటు సిబ్బంది మార్కెట్ లో పర్యటించాలి,అంతేగానీ ఏమి తేలియని కమిటీతో సెక్రటరీ స్థాయి అధికారి పర్యటిస్తే సంఘటన స్థలంలో వాస్తవాలు వెలుగు చూస్తే, కార్యాలయం సిబ్బంది చేతి వాటం ఉందనికొనే అవకాశం లేదా ? ఎందుకు అందరూ కలిసి గుంపులు గుంపుగా మార్కెట్లో పర్యటించి అందరికీ ఏం సందేశం ఇవ్వాలనుకుంటే ఉన్నారు.అసలు విషయానికి వస్తే బోయిన్ పల్లి మార్కెట్ కమీషన్ ఏజెంట్లు ఏమైనా తప్పు జరిగితే కార్యాలయానికి పిలిచి మందలిచ్చాలి అంతేగానీ వ్యాపార లావాదేవీలు జరుగుతున్న సమయంలో ఖరీదు దారులు ముందు అవమానించడం సరైన విధానం కాదన్నారు. ఇలా చేయడం వల్ల మార్కెట్ పరువూ ప్రతిష్ఠకు దెబ్బ తినే అవకాశం లేకపోలేదని కమీషన్ దార్లు ఆవేదన చెందుతున్నారు.ఒకవేళ నిజంగా లైసెన్స్ దార్లు తప్పు జరిగితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కానీ ఇలా వ్యవహరించడం సరికాదని మార్కెట్ వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎదేమైనా కమిటీ తీసుకుబోయే నిర్ణయాలు

## మాజీ ఆత్మ కమిటీ చైర్మన్

# బత్తుల వీరయ్య సతీమణి మృతి

### పాడె మోసిన బిఆర్ఎస్ నాయకులు వనమా రాఘవ





సుజాతనగర్ (ప్రశ్న న్యూస్) పార్టీని నమ్ముకున్న వారికి అండగా ఉంటామని మరోసారి నిరూపించారు బిఆర్ఎస్ నాయకులు వనమా రాఘవ. ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ బత్తుల వీరయ్య సతీమణి మృతి చెందారు. మంగళవారం బత్తుల వీరయ్య కుటుంబాన్ని పరామర్శించిన వనమా రాఘవ త్రివేణి పార్థివదేహానికి నివాళులర్పించారు. శోకసముద్రంలో మునిగిన వీరయ్య కుటుంబ సభ్యులను ఓదార్చిన అనంతరం అంతిమ యాత్రలో పాల్గొని స్వయంగా పాడే మోశారు. ఆయన వెంట మండల అధ్యక్షులు లావుడ్య సత్యనారాయణ, ఆత్మకమిటీ మాజీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, ఉర్దూఘర్ చైర్మన్ అన్వర్ పాషా, ఏనుగుల శ్రీను, స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు

## దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టాం

**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**పెద్దల చట్టం ధరణి, పేదల చట్టం భూ భారతి**

**ప్రతి రైతుకు భూ భద్రత కల్పించడమే లక్ష్యంగా భూ భారతి చట్టం**

**6 వేల ప్రైవేట్ సర్వేయర్ల నియమించి అవసరమైన శిక్షణ అందిస్తాం**




పెద్దపల్లి(ప్రశ్న న్యూస్) దేశానికి ఆదర్శంగా ప్రభుత్వ రూపొందించిన భూ భారతి చట్టం నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం - 2025 పై నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు ప్రోటోకాల్ %డ%పబ్లిక్ రిలేషన్స్ హర్కర వేణుగోపాల్, కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ టి.భాను ప్రసాద్ రావు లతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వ పెద్దలు స్వార్థ పూరితంగా నాలుగు గోడల మధ్య ఎవరి అభిప్రాయాలు తెలుసుకోకుండా ధరణి చట్టం తయారు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం దేశంలోనే 18 రాష్ట్రాల్లోనే 20 చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి వేల మంది ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని వారి కోరిక మేరకు భూ భారతి చట్టం తయారు చేశామని అన్నారు. రాష్ట్రంలోనే ప్రతి రైతుకు భరోసా భద్రత కల్పించాలని ఎన్నో రాత్రులు శ్రమించి, మేధావులతో చర్చించి, ఒక్క రోజు ఆలస్యం జరిగిన పేదలకు మంచి జరగాలనే తపనతో భూ భారతి చట్టాన్ని తయారు చేశామని తెలిపారు. భవిష్యత్తులో ఏ రాష్ట్రంలో రెవెన్యూ చట్టం తయారు చేయాలన్న ఆదర్శంగా ఉండే విధంగా భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం తయారు చేసిందని, దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం నిలుస్తుందని అన్నారు

## అసంఘటిత రంగంలోని కార్మికులకు చట్టపరమైన అవగాహన కలిగి ఉండాలి

**ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి వి.శ్రీనివాస్**



గద్వాల్ (ప్రశ్న న్యూస్) మండలంలోని మదనపల్లి గ్రామంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సులో అసంఘటిత రంగంలోని కార్మికుల కొరకు ఉద్దేశించిన చట్టపరమైన అవగాహన సదస్సలో ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వి.శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసంఘటిత కార్మికుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అసంఘటిత కార్మికుల యొక్క చట్టాల గురించి వివరించారు. అసంఘటిత రంగ కార్మికులు అంటే ప్రభుత్వంతో అధికారికంగా నమోదు కాని వ్యాపారాలో పని చేసే వ్యక్తులు, తరచుగా చట్టపరమైన, నియంత్రణ చట్టానికి వెలుపల పని చేస్తారు. ఈ రంగం చిన్న వ్యాపారాలు నుండి ఇంటి ఆధారత పని వరకు విస్తృత శ్రేణి కార్యకలాపాలను కలిగి ఉంటుంది,ఎక్కువ మంది శ్రామిక శక్తిని కలిగి ఉంటుందని అన్నారు.

అసంఘటిత రంగ కార్మికులు తరచుగా తక్కువ వేతనాలు సామాజిక భద్రత లేకపోవడం,క్రమ రహిత ఉపాధి వంటి సమస్యలను కలిగి ఉంటుంది కార్మికులందరూ లేబర్ కార్డు, ఇస్రం కార్డు ప్రతి ఒక్క కార్మికుడు కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్డుల వల్ల ప్రభుత్వం యొక్క సదుపాయాలని వినియోగించుకోవచ్చు అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని మీసేవ కేంద్రం ఉపయోగించుకోవాలన్నారు. వారి యొక్క సమస్యలను దరఖాస్తు రూపంలో జిల్లా న్యాయ విజ్ఞాన సదస్సుకు అందచేయాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ వి. రాజేందర్,బి. శ్రీనివాసులు,లక్ష్మణ స్వామి పాల్గొన్నారు.

# అనంచిన్నిపై తొలి కేసు కొట్టివేత

## ఫిర్యాదు కన్నా ముందే ఎఫ్ఆర్ కేసు కొట్టేసిన సుప్రీంకోర్టు

- దేశ చరిత్రలో తొలిసారి
- ఐ.పి.ఎస్. మీదే ఆరోపణలు
- తప్పించుకోలేక అనేక తప్పుడు కేసులు
- ఖమ్మం న్యాయస్థానంలో కొనసాగుతున్న న్యాయవిచారణ
- వేధించిన పోలీసుల భవిష్యత్తు ఏమిటి.?
- అండగా నిలిచిన 'ప్రజాప్రశ్న'




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) పుష్కరకాలంగా ఓ పాత్రికేయుడు పోలీసు శాఖ పొరపాటు చేసిందంటూ న్యాయస్థానంలో పోరాటం. కింద స్థాయిలో కేసు కొట్టివేత. ఎట్టకేలకు ఆ అసంబద్ధమైన కేసును చివరకు సుప్రీంకోర్టు నేడు (మంగళవారం) కొట్టివేసింది. చట్టాలను కాపాడాల్సిన పోలీసు అధికారులు న్యాయ వ్యవస్థను తన ఇష్టారాజ్యంగా వాడుకున్న అసాధారణ సంఘటనకు ఖమ్మం వేదిక అయింది. భారతదేశ న్యాయ చరిత్రలో ఓ అసాధారణ సంఘటన. పోలీసు వ్యవస్థకు ఈ అధికారుల కారణంగా తలవంపులు తెచ్చిన పరిస్థితి. నేరగాళ్లు వందమంది తప్పించుకున్నా పర్వాలేదు. కానీ ఒక నిర్దోషికి శిక్ష పడకూడదనే అత్యున్నత ఆశయంతో మనదేశంలోని ప్రతి న్యాయస్థానం సగర్వంగా నూట నలభై కోట్ల ప్రజానికానికి పెద్ద దిక్కుగా సేవలందిస్తోంది. సత్యం మాత్రమే పలకాలని జాతిపిత ఫొటో ప్రతి కార్యాలయంలో కనిపిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులందరూ ప్రజా పన్నులతో జీతాలు పొందుతున్నారని తెలుసు. పోస్టుమ్యాన్, డ్రైవర్లు, గురా?లు, అటవీ అధికారులు, పోలీసులు...ఇలా ప్రభుత్వ ఉద్యోగులలో కొందరు ఖాకీ రంగు దుస్తులలో ప్రతినిత్యం ప్రజలకు సేవలందించే వారే. మరి ఒక్క పోలీసు మాత్రమే న్యాయ వ్యవస్థకు ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తుంది. రక్షణ కల్పించడానికి మాత్రమే పోలీసు ఉద్యోగి అహర్నిశలు కష్టపడే వారెందరో ఉన్నారు. ఈ కథనం పోలీసుశాఖకు వ్యతిరేకం కాదు. అందులోని నీచ, నికృష్టులకు చెంపదెబ్బ లాంటిది. న్యాయవ్యవస్థను వికృత అధికారులు ఎలా తప్పుదారి పట్టిస్తూ, తప్పు మీద తప్పు చేసుకుంటూ వెళ్ళారు. ప్రతిది పక్కాగా చేశామని ధీమాతో అధికార దుర్వినియోగం. ఆధారాలన్నీ ఇచ్చారు. 12ఏళ్ళ పాటు బాధితుడు అనేక ఆధారాలను సంపాదించాడు. అందులో వీడియోలు కూడా ఉండటం విశేషం. ఈ కథనంలోని ప్రతి అక్షరం లిఖితపూర్వక ఆధారాలతో అందిస్తున్నది.


ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

ఫిర్యాదు కన్నా ముందే ఎఫ్ఆర్ కేసులో

సుప్రీంకోర్టు స్టే

- దేశ చరిత్రలో తొలిసారి - ఐ.పి.ఎస్. మీదే ఆరోపణలు - తప్పించుకోలేక తప్పుడు కేసులు - ఖమ్మం న్యాయస్థానంలో కొనసాగుతున్న న్యాయవిచారణ

### అసలేం జరిగింది.?

2013, ఆగస్టు15వ తేదీ.. దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి.

అదే సమయంలో తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం జిల్లాలోని ఒకటవ టౌన్ పోలీసు స్టేషన్... దేశం నెవ్వెరపోయే కుట్రకు తెర లేచింది. ఎఫ్.ఐ.ఆర్, ఇతర ప్రక్రియలకు రోజుల తరబడి ఆలస్యం చేసే పోలీసులు ఈకేసులో కేవలం 11 నిమిషాలలో ఆ ప్రక్రియ మొత్తం పూర్తి చేయడం గమనార్హం. ఉదయం ఆరు గంటలకు ఫిర్యాదు. జనరల్ డైరీలో ఎంట్రీ, వెంటనే ఎఫ్.ఐ.ఆర్. అ వెంటనే పంచనామాలు, విచారణ పూర్తి, ఖమ్మానికి 200 కి.మీ. దూరంలోని హైదరాబాద్ లోని నిదింతుని ఇంటకు ఉదయం 6.11 నిమిషాలకే చేరుకున్న పోలీసులు. ఇది ఎలా సాధ్యం..? అని అడిగితే వారు వచ్చిన ట్రాన్స్ ఫోర్ట్ లేఖను ముచ్చటగా మూడుసార్లు అందించారు. అందులోని కేసు వివరాలలోకి వెళితే అది పోలీసుల చేతులలో ముగిసిన కేసుగా తేలింది.

### హైకోర్టు ఆదేశాలా.? అయితే మాకు ఏంటి.?

ఈ కేసులో 'అన్ని చర్యలు ఆపుచేయాలని' రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం సెప్టెంబరు 4వ తేదీన ఉత్తర్వులు ఇచ్చింది. ఆ ఉత్తర్వులు అటు పోలీసుశాఖకు, ఇటు న్యాయశాఖకు అదే నెల 17న అందాయి. అయితే తాము చాలా.. చాలా గొప్పోళ్ళమని భావించే ఖాకీ ఉద్యోగి హైకోర్టు ఆదేశాలను 'త్రోసి రాజు' అంటూ 19వ తేదీన చార్జిషీట్ వేశారు. అభ్యంతరం వ్యక్తం చేయాల్సిన న్యాయాధికారులు ఆ విషయాన్ని పట్టించుకోలేదు. తాము ప్రతిదీ ఖచ్చితంగా చేశామని లిఖితపూర్వకంగా రాసి మరీ వ్యవస్థలన్నింటినీ 12 ఏళ్ళుగా పోలీసులు పక్కాగా నమ్మించారు. ఈ విషయాలన్నీ నాటి సిఐ వెంకటేష్, ఈ కేసు విచారణ అధికార హోదాలో ధృవీకరించి మరీ ఇచ్చారు. ప్రస్తుతం ఈయన ఏ.సి.పిగా పనిచేస్తున్నారు. ఈ వ్యవహారంలో నాటి జిల్లా ఎస్పీ ప్రమేయం ఉన్నట్లు అనేకసార్లు బాధితుడు చెప్పాడు. ఆయన

అరుపులు అరణ్య రోదనగా మిగిలింది. అంతా పోలీసులదే నిజమని నమ్మారు. ఇప్పుడు అందరి బతుకులు బయటపడ్డాయి.

### ఇలా జరగాలి.?

'ఏ పోలీసు స్టేషనులో అయిన ఎఫ్.ఐ.ఆర్. అయితే 24 గంటలలోగా సంబంధిత న్యాయస్థానానికి ఆ విషయాన్ని తప్పక తెలియజేయాలి' అనే నిబంధన ఉంది. అన్యాయం తాత్కాలికంగా నిజమనే భ్రమలో ఉంచుతుంది. నిజం నిలకడ మీద తెలుస్తోంది. అన్న చందాన బాధితుడు న్యాయశాఖలోని రికార్డులు సంపాదించాడు. ఫిర్యాదు ఆగస్టు 15, ఉదయం ఆరు గంటలకు అందగా వెంటనే ఎఫ్.ఐ.ఆర్. అయితే ఆ రోజు జాతీయ సెలవు దినం కావడంతో ఆగస్టు 16వ తేదీన న్యాయస్థానానికి ఆ ఎఫ్.ఐ.ఆర్ చేరాలి. కానీ ఆగస్టు 14వ తేదీన అవే సెక్షన్లు, అదే ఎఫ్.ఐ.ఆర్ అందినట్లు సంబంధి న్యాయాధికారి రిజిస్టర్ లో స్వయంగా సతంకం చేశారు.

అంటే ఫిర్యాదు కన్న ఒకరోజు ముందే న్యాయస్థానానికి చేరింది. ఈ విషయాలపై కోర్టు ధిక్కారణ కేసు కూడ బాధితుడు ఆధారాలతో హైకోర్టులో దాఖలు చేశారు. ఈ విషయాలపై హైకోర్టులో వాదోపవాదాలు జరగగా... కేసును, కోర్టు ధిక్కారణ కేసును కలిపి హైకోర్టు కొట్టేసింది. **కొసమెరుపు:** తనను పుష్కర కాలంగా వేధించిన పోలీసుల పరిస్థితి ఏమటనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. వెయిట్ అండ్ సీ..!

### కొట్టిపడేసిన సుప్రీంకోర్టు

హైకోర్టు ఆదేశాలను ఛాలెంజ్ చేస్తూ వాది అనంచిన్ని వెంకటేశ్వరరావు సుప్రీంకోర్టును ఫిబ్రవరిలో ఆశ్రయించారు. దీనిపై మంగళవారం జరిగిన వాదోపవాదాలు విన్న సుప్రీంకోర్టు కొట్టేసింది. ఈ వ్యాజ్యంలో అనంచిన్ని వెంకటేశ్వరరావు వ్యక్తిగత కారణాలతో వైదొలిగిన ముంబై హైకోర్టు జస్టిస్ శేషాద్రి నాయుడు, లా టాపర్ విధి పంకజ్ ఠాకర్ (న్యూఢిల్లీ) వారిని తన తరఫున వాదనల కోసం ఎంచుకున్నారు.

## చెడిపోయి ఫంగస్ ఉన్న పావ్ బాజీ బ్రెడ్ అమ్ముతున్న పికప్ పాయింట్ బేకరి

-ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీల్లో వెల్లడి: ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష

-ప్రజలు పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న పికప్ పాయింట్ బేకరి




జగిత్యాల జిల్లా బ్యూరో (ప్రశ్న న్యూస్) ఫుడ్ సేఫ్టీ అధికారులకు వచ్చిన పిర్యాదు మేరకు జగిత్యాల కేంద్రంలోని పికప్ పాయింట్ బేకరిలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు చేశారని ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష తెలిపారు.పికప్ పాయింట్ బేకరిలో తనిఖీలో ఫంగస్ ఉన్న పావ్ బాజీ బ్రెడ్ ను గుర్తించారు. పికప్ పాయింట్ యాజమాన్యం పావ్ బాజీ బ్రెడ్ కు సంబంధించి ఎలాంటి షెల్ఫ్ లైఫ్ పాటించట్లేదు అని తెలిపారు. శాంపిల్స్ ను లాబొరేటరీ కి పంపి క్షుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అమెరికాలో టోర్నడోల బీభత్సం...

- వేల భవనాలు ధ్వంసం, చీకట్లో టెక్సాస్, ఓక్లహామా



**అమెరికా (ప్రశ్న న్యూస్):** మధ్య అమెరికాలోని పలు రాష్ట్రాలు టోర్నడోల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. సోమవారం సంభవించిన నాలుగు శక్తివంతమైన టోర్నడోలు టెక్సాస్ నుంచి కెంటకీ వరకు విస్తృత ప్రాంతంలో విధ్వంసం సృష్టించాయి. ఈ పెనుగాలుల ధాటికి అనేక భవనాలు కుప్పకూలగా, విద్యుత్ సరఫరా వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది. దీంతో అనేక నగరాలు, పట్టణాలు అంధకారంలో చిక్కుకున్నాయి.ఓక్లహామా రాష్ట్రంలో పరిస్థితి దయనీయంగా ఉంది. ఇక్కడ ఒక అగ్నిమాపక కేంద్రంతో పాటు కనీసం పది నివాస గృహాలు పూర్తిగా నేలమట్టమయ్యాయి. ఈ ప్రాంతాల్లో దాదాపు 1,15,000 మంది ప్రజలు విద్యుత్ సౌకర్యం లేక చీకటిలోనే గడపాల్సిన దుస్థితి నెలకొంది. టోర్నడోల ప్రభావంతో పలు జాతీయ రహదారులు కూడా దెబ్బతిన్నాయి. దీంతో అధికారులు ముందుజాగ్రత్త చర్యగా వాహనాల రాకపోకలను నిలిపివేశారు. ఉత్తర టెక్సాస్‌లో వడగళ్ల వాన బీభత్సం సృష్టించింది. ఇక్కడ సుమారు 11.4 సెంటీమీటర్ల వ్యాసంతో కూడిన పెద్ద పెద్ద వడగళ్లు పడ్డాయని స్థానిక వాతావరణ విభాగం అధికారులు వెల్లడించారు. మరోవైపు, సెయింట్ లూయిస్ నగరంలో టోర్నడోల వల్ల కనీసం 5,000 భవనాలు దెబ్బతిన్నాయని, దీనివల్ల సుమారు 1 బిలియన్ డాలర్ల ఆస్తి నష్టం వాటిల్లిందని తెలుస్తోంది.ముఖ్యంగా కెంటకీ రాష్ట్రం టోర్నడోల తాకిడికి తీవ్రంగా నష్టపోయింది. గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఈ ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఇప్పటివరకు 12 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేశారు. నష్టాన్ని అంచనా వేసే పనులు కొనసాగుతున్నాయి.

# గ్రేటర్ హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాలకు రాజకీయ నాయకుల అండదండలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్న ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు వీరి కనుసైగల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు డ్యూటీ చేస్తున్నారు. ప్రభుత్వంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న టౌన్ ప్లానింగ్ అధికారులు రాజకీయ నాయకుల కనుసైగల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు రాజకీయ నాయకుల అనుచరులు అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టిన చూసి చూడనట్టు అధికారులు ఉంటున్నారు. ప్రజలు ఎన్ని ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని, గ్రేటర్ హైదరాబాదులో ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా అనేక అక్రమ నిర్మాణాలు చేపడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనక ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.గ్రేటర్ హైదరాబాదులో అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే రానున్న రోజుల్లో భారీగా నీటి కష్టాలు తప్పవని, కాలుష్యం విపరీతంగా పెరిగిపోతుందని, చార్మినార్ గుల్జార్ హౌస్ లో జరిగిన సంఘటన వల్లనైనా జిహెచ్ఎంసి అధికారులు అక్రమ నిర్మాణాలు అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాజకీయ నాయకుల కనుసైగల్లో అధికారులు పనిచేయవలసిన అవసరం లేదని, చట్టానికి అందరూ ఒకటేనని, చట్ట విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని, అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తే టౌన్ ప్లానింగ్ అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వ ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని ప్రజలు ముఖ్యమంత్రి కి సూచిస్తున్నారు. అనుమతులకు విరుద్ధంగా ఎవరు నిర్మాణాలు చేపట్టిన అధికారులు సహించవద్దని ప్రజల ప్రాణాల కంటే ఏది ఎక్కువ కాదని, 100 గజాల్లో ఐదంతస్తుల బిల్డింగ్ నిర్మాణం చేపడితే జరగరాని సంఘటన జరిగినప్పుడు దానికి బాధ్యులు టౌన్ ప్లానింగ్ అధికారుల లేక అక్రమ నిర్మాణానికి వత్తాసు పలికిన స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్ల అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశాక ఎన్నో మార్పులు జరుగుతాయని ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు చేపడతారని ముఖ్యమంత్రి కి ఫిర్యాదు చేసిన అధికారులు మాత్రం పట్టించుకోకుండా అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్నారు.



ముంబై మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న మున్సిపల్ అధికారి ఇంటిలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తే 100 కోట్లకు పైగా బంగారం, నగదు, రిజిస్ట్రేషన్ పేపర్లు, విలువైన వస్తువులు అధికారులకు షాక్ ఇచ్చే విధంగా అక్రమ సంపాదన ఆ అధికారి ఇంటిలో లభించింది అంటే గ్రేటర్ హైదరాబాదులో డిప్యూటీ కమిషనర్, మున్సిపల్ కమిషనర్, జోనల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఏసిపి, టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్, చైన్ మాన్ ల అక్రమ సంపాదన గ్రేటర్ హైదరాబాదులో ఎంత ఉంటుందో ఊహించుకోవచ్చని ప్రజలు పేర్కొంటున్నారు. గ్రేటర్ హైదరాబాదులో అనుమతులకు విరుద్ధంగా ఎన్నో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని, హైడ్రా త్వరగా అక్రమ నిర్మాణాలను చేపట్టిన వారిపై పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేయాలని ఏ అధికారి అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతాడో ఆ అధికారిపై కూడా కేసులు నమోదు చేయాలని, అలా జరిగినప్పుడే అక్రమ నిర్మాణాలకు పులిస్టాప్ పడుతుందని రాజకీయ నాయకులూ కూడా అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతూ అక్రమ సంపాదనకు వత్తాసు పలుకుతున్నారని అలాంటి వారిపై కూడా కేసులు నమోదు చేయాలని, గ్రేటర్ హైదరాబాద్ లో అక్రమ నిర్మాణాలపై 100% టాక్స్ విధించాలని, ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలపై 100% పెనాల్టీ విధించాలని, అక్రమ నిర్మాణం చేపట్టే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని గ్రేటర్ లో ట్విట్టర్ ద్వారా మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన సమాధానం చెప్పడం లేదని, సాక్షాత్ జిహెచ్ఎంసి కమిషనర్ కూడా అక్రమ నిర్మాణాలపై మౌనం వహించడం వెనక ఆయన హస్తం కూడా ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ట్విట్టర్ కి సమాధానము వచ్చేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎక్స్ లో సమాధానం చేసిన సమాధానానికి బదులు రావడంలేదని, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమ నిర్మాణాలు చేపట్టే వారిపై కేసులు పెట్టాలని గగ్గోలు పెట్టిన నాయకులు ఇప్పుడు అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతూ తమ ఆదాయాన్ని పెంచుకుంటున్నారు. ఇప్పటికైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలికే అధికారులకు రాజకీయ నాయకులకు గట్టిగా బుద్ధి చెప్పాలని గ్రేటర్ హైదరాబాద్ ప్రజలు కోరుతున్నారు.




### కొత్త కమిషనర్ చర్యలు తీసుకునేనా.?

ఇప్పటివరకు జిహెచ్ఎంసి కమిషనర్లుగా విధులు నిర్వహించిన అధికారులు టౌన్ ప్లానింగ్ విభాగమును ప్రక్షాళన చేయడంలో పూర్తిగా విఫలం చెందారు ఐఎస్ ఐఏఎస్ స్థాయి అధికారులే ఒక విభాగమును గాడిలో పెట్టడం లేదంటే వాళ్ల ఉన్నత చదువు వృధానేనా అన్న విమర్శలు ప్రజల నుండి వెల్లివేత్తాయి గతంలో అనేకమంది కమిషనర్లు పూర్తిగా విఫలం చెందారు మరి కొత్తగా వచ్చిన కమిషనర్ ఎలా పాలన అందిస్తారో చూడాలి.

కొత్తగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు చేపట్టాలని, టౌన్ ప్లానింగ్ సెక్షన్లో ఏ అధికారి అక్రమ నిర్మాణాలకు ప్రోత్సహిస్తారో సంఘటన జరిగినప్పుడు అధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా చట్టం ఉన్న ఎందుకు అమలు చేయడం లేదని, గ్రేటర్ లో ఇకనైనా అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలకకుండా నూతన కమిషనర్ కర్ణన్ కఠిన చర్యలు చేపట్టాలని గ్రేటర్ ప్రజలు కోరుతున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588